


# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 01-09-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 350 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## స్వచ్ఛభారత్
## ప్రపంచానికే ఆదర్శం

- ఆంధ్రాయూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తా
- విశాఖ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ హరిబాబు



వార్త 2లో..

ముంబయిలో భవనం కూలి

# 10మంది దుర్మరణం

### ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది సహా 15మందికి గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు



ముంబయి: ఓ వైపు భారీ వర్షాలతో అతలాకుతలమవుతున్న దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భిండి బజార్ ప్రాంతంలో గురువారం ఓ ఐదంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది సహా 15 మంది గాయపడగా.. మరో 25 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం 8.30గంటల తరువాయి 2లో

## విజయవంతంగా నింగికెగిసిన పీఎస్ఎల్వీ-సీ29



శ్రీహరికోట: నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ నుంచి ప్రయోగించిన పోలార్ ఉపగ్రహ వాహక నౌక-సీ39 (పీఎస్ఎల్వీ) నింగిలోకి దూసుకెళ్లింది. 29 గంటల కౌంట్‌డౌన్ ప్రక్రియ అనంతరం గురువారం సాయంత్రం సరిగ్గా 7 గంటలకు రాకెట్‌ను ప్రయోగించారు. నావిగేషన్ వ్యవస్థకు సంబంధించి ఐఆర్ఎన్ఎస్ఎస్-1 హెచ్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనుంది. ఈ రాకెట్‌ను విజయవంతంగా గగనంలోకి పంపించేందుకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకే కౌంట్‌డౌన్ తరువాయి 2లో



## ఆ డబ్బంతా
# చట్టబద్ధం కాదు

- నోట్ల రద్దు కుంభకోణం కాదు
- ప్రత్యక్ష పన్నుల ఆదాయం పెరిగింది
- నల్ల ధనం 90 శాతం నిర్మూలనైంది
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ

దిల్లీ: పెద్దనోట్ల రద్దు ఫలితం వూహించినట్లే సానుకూలంగా ఉందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. దీనివల్ల ఆర్థికంగా దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. అయితే రద్దు తరువాయి 2లో

### ఢిల్లీకి చేరిన
## తమిళ ప్రకంపన!

- వెంటనే బలపరీక్ష నిర్వహించాలి
- గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వండి
- రాష్ట్రపతిని కోరిన ప్రతిపక్ష సభ్యులు



న్యూఢిల్లీ: తమిళ రాజకీయ ప్రకంప నలు ఢిల్లీకి చేరా యి. సీఎం పళని స్వామికి మెజారిటీ లేదని, తమిళ నాడు అసెంబ్లీని వెంటనే సమావేశ పరిచి.. బల పరీక్ష ను నిర్వ హించా లంటూ ప్రతిపక్ష నేతల బృందం గురువారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసింది. రాష్ట్రపతిని కలిసినవారిలో డీఎంకే, వామపక్షాలు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

అన్నాడీఎంకేలో దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు ఎదురుతిరగడంతో పళని సర్కారు మైనారిటీలో పడిన సంగతి తెలిసిందే. సీఎం పళని వర్గానికి మెజారిటీ తరువాయి 2లో

### పోర్టులో రేడియో ఫ్రీక్వెన్సీ
## గుర్తింపు గేటు ప్రారంభం



విశాఖపట్నంః విశాఖ పోర్టులో అత్యాధునిక ప్రవేశమునకు ఉద్దేశించి ఈస్ట్ క్వా-7 మరియు జిసిబి గేట్ల వద్ద రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ గేట్లను విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి. కృష్ణంబాబు గురువారం ప్రారంభించారు. భారతీయ పోర్టుల నవీకరణలో భాగంగా మరియు రక్షణకు మరింత బలోపేతం చేసేందుకు ఆర్ఎఫ్ఐడి వ్యవస్థను విశాఖ పోర్టులో ప్రవేశపెట్టారు. కేరళకు చెందిన కెల్ట్రాన్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను విశాఖపట్నం పోర్టులో పూర్తి చేసింది. ఆర్ఎఫ్ఐడి వ్యవస్థ ద్వారా రిజిస్టరు కాబడిన పోర్టు ఉద్యోగులు, పోర్టు ద్వారా వ్యాపార లావాదేవీలు నడిపిన వారు, సందర్శకులు మాత్రమే లోపలికి ప్రవేశించే అవకాశం ఉంటూ పోర్టు యొక్క భద్రత మరింత కట్టుదిట్టం కానుంది. ఇది అనధికారిక ప్రవేశాలను తగ్గించి పోర్టు వ్యవహారాల్లో పారదర్శకత పెరగనుంది.

## అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి



అమరావతి: అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. అంతర్జాతీయ స్థాయిలో నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి పేరు మరోమారు మార్మోగనుంది. అమెరికా, ఐరోపా దేశాల్లో త్వరలో జరగనున్న అంతర్జాతీయ బౌద్ధ విశేషాల ప్రదర్శనలో అమరావతి, ఆంధ్రదేశం తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



కమల్‌హసన్ రాజకీయాల్లోకి దిగుతున్నారు! ఇక రంజుగా ఉంటుంది రాజకీయం!!

## పారిశుధ్య పరికరాలను అందజేసిన హెచ్‌పీసీఎల్



సింధియా: సియస్ఆర్ కార్యక్రమంలో భాగంగా జీవియంసీ పారిశుద్ధ్య విభాగానికి సుమారు రూ.45లక్షల విలువ గల పారిశుద్ధ్య పరికరాలను (డస్ట్‌బిన్‌లు, కంపాక్టర్) హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (విశాఖ రిఫైనరీ) గురువారం అందజేసింది. పారిశ్రామిక ప్రాంతం హెచ్‌పిసియల్ ప్రదాన ద్వారం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు చేతులుమీదుగా ఈ పరికరాలను జీవియంసీ అధికారులకు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ హెచ్‌పియల్ (విశాఖ రిఫైనరీ) యాజమాన్యం సి.యస్.ఆర్‌లో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్య ఆరోగ్యానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుండడంపట్ల ఆయన ఆనందం వ్యక్తం తరువాయి 2లో

### సింహాచలేశుని దర్శించుకున్న ఉమ్మడి రాష్ట్రాల

# హైకోర్టు న్యాయమూర్తి



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరాహలక్ష్మి నరసింహస్వామివారిని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి మురళీధర్ ప్రధాన్ డి దర్శించుకున్నారు . వీరికి ఆలయ సహాయ కార్య నిర్వాహణాధికారి ఎంవికె ఆచార్యులు పూలమాల వేసి ఆహ్వానం పలికారు. అర్చక స్వాములు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు కప్పస్థంబం ఆలింగనం చేసుకుని వేద నాదాల మధ్య బేడా ప్రదక్షణ చేసారు . స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.

ఆలయ పర్యవేక్షకులు రామకృష్ణ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ఇసిఇ విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ ప్రారంభం**

**పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.సోమనాధ రావు**




ఆంధ్ర విశ్వవిద్యాలయంః సాంకేతికను సద్వినియోగం చేసుకుంటూ మెరుగైన బోధన జరపాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.సోమనాధ రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను చేరువ చేస్తూ,బోధన సుసంపన్నం చేయాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మౌళిక వసతుల కల్పనకు తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. ఇటువంటి వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ విభాగాలలో అవసరమైన అన్నిమౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇప్పటికే పలు సంస్థలు వర్సిటీని సందర్శించి ఉపాధిని అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేసాయన్నారు. వీటిని అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలన్నారు. నిర్ధిష్టమైన ప్రణాళికతో యువత ముందుకు సాగాలన్నారు. విభాగాధిపతి, పాలక మండలి సభ్యులు ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ టెక్విప్ నిధులతో విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇసిఇ విభాగం విద్యార్థులకు జ్ఞానంతో సుసంపన్నం చేస్తూ ప్రత్యక్ష తర్ఫీదును ఇవ్వడం జరుగుతోందన్నారు. బోధన, పరిశోధనలకు ప్రాధాన్యం కల్పిస్తూ వర్సిటీ ఆచార్యులు విశిష్ట పరిశోధనలు జరుపుతున్నారన్నారు.

## ఘనంగా వినాయక నవరాత్రి మహోత్సవాలు



రావులపాలెం : వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండలంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసి గురువారం వినాయకునికి పూజలు ఘనంగా నిర్వహించారు. గణపతి ఆలయాల్లో, ఉత్సవ మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక మండపాల్లో రాత్రి వేళల్లో వేలాది మంది భక్తుల నడుమ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది. ఉత్సవ మండపాల్లో వివిధ ఆకారాల్లో కొలువుదీరిన గణనాధులు, విద్యుత్ దీపాలంకరణలతో మిరుమిట్లు గొలిపే లైటింగ్‌తో భక్తులను, చూపరులను నయనానందకరం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా మండల పరిధి ఊబలంకలో గణపతి నవరాత్రోత్సవాల్లో శివాలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో రావులపాలెంకు చెందిన "విఘ్నేశ వైష్ణవి నాట్యాలయ" బృందంచే ఏర్పాటు చేసిన నృత్యరూపకాలు భక్తులను ఎంతగానో ఆకర్షించాయి.

# ప్రజా సంక్షేమమే బిజెపి లక్ష్యం

**బిజెపి నేషనల్ కోఆర్డినేటర్ పురిఘళ్ళ రఘురాం**



రావులపాలెం : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తోందని గురువారం నేషనల్ కో-ఆర్డినేటర్ పురిఘళ్ల రఘురాం అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా విజయవాడ నుండి కాకినాడ వెళ్తూన ఆయన్ను జిల్లా కార్యవర్గ సభ్యుడు కంకటాల వెంకటరత్నం(నాని) ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ స్థానికంగా బిజెపి పార్టీకి ఇటీవల కాలంలో నాని ఎనలేని కృషి చేస్తున్నారని, నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పాల్పడుతున్నారని అన్నారు. పార్టీలో కష్టించి పనిచేసేవార్కి ఎప్పుడూ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన అన్నారు. మోడీ ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి కార్యకర్త ప్రజలకు చేరేలా కృషిచేయాలన్నారు. ఈ స్వాగత కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు జనిపిరెడ్డి తాతారావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్‌మెంట్ జీవితం ఆరోగ్యం, ఆనందంగా గడపాలి

**కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : సుదీర్ఘకాలం పాటు జివియంసి లో విధులు నిర్వర్తించి, రిటైర్‌మెంట్ తీసుకొంటున్న అందరు ఆరోగ్యం, ఆనందమయమైన జీవితం గడపాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో పదవీవిరమణ గావించిన 13 మందికి గురువారం ఆయన సన్మానిం చారు. రిటైర్‌మెంట్ అయిన వారు అసిస్టెంట్ కమిషనర్ ( ఇన్‌ఛార్జి) ఎ.మునీశ్వరరావు, రెవిన్యూ ఆఫీసర్ పి.వి.రమణమూర్తి, డిప్యూటి ఎడ్యూకేషనల్ ఆఫీసర్ సి.హెచ్ ఉషారాణి, టాక్స్ కలెక్టర్ జి.అప్పారావు, రికార్డు అసిస్టెంట్ ఎ.అనసూయాదేవి, ఆఫీస్ సబార్టినేట్ జె.లక్ష్మణరావు, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ వి.సత్యనారాయణ, శానిటరీఇన్‌స్పెక్టర్ ఎమ్.వసంతకుమార్, పి.హెచ్ మేస్త్రీ ఎన్.విజయ్, పి.హెచ్ వర్కర్లు ఎమ్.ఎల్లయ్య, బి.సత్యవతి, పి.భాగ్యవతి, ఓ.పోలారావు లను అభినందించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ, డిసిఆర్ వి.రవీంద్ర, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, నాలుగవ జోనల్ కమిషనర్ ఎస్ రమణమూర్తి, గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆనందరావు, యూనియన్ ప్రతినిధి ఎల్.భాస్కరరావు, తదితరులు ప్రసంగించారు.

అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి అధ్యక్షతవహించారు.

**మొదటి పేజీ తరువాయి**

## అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి

అంశాలపై ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తికావడాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శనను నిర్వహించారు. ప్రపంచంలోని ప్రసిద్ధ మ్యూజియాల్లో అమరావతి ఉంది. ఆంధ్ర దేశపు బౌద్ధ విశేషాలను నిర్వాహకులు సేకరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియాల్లోని అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన సంబంధిత విశేషాలు, కళాఖండాలు, చారిత్రక వస్తువులన్నింటినీ సమీకరించి, ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో ఉంచారు.

## ముంబయిలో భవనం కూలి 10మంది మృతి

ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. భవనంలో తొమ్మిది కుటుంబాలు నివసిస్తున్నాయని అగ్నిమాపక విభాగ అధికారులు తెలిపారు. భవనంలో ఓ ప్లేస్కూల్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఉదయమే ఈ ఘటన చోటుచేసుకోవడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ భవనం 50ఏళ్ల క్రితం నిర్మించారని స్థానికులు చెబుతున్నారు.

కాగా.. ముంబయిలో మంగళవారం భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. దీంతో వరదలు సంభవించి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదల కారణంగా ముంబయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటికే 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఢిల్లీకి చేరిన తమిళ ప్రకంపన!

లేకపోయినా.. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహించకుండా గవర్నర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీకి అనుకూలంగా ఆయన వైఖరి ఉందని ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతి దృష్టికి తీసుకొచ్చారు. దినకరన్ వర్గం ఎమ్మెల్యేల తిరుగుబాటు నేపథ్యంలో వెంటనే అసెంబ్లీ సమావేశపరిచి.. బలపరీక్ష నిర్వహించేలా గవర్నర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ రాష్ట్రపతిని కోరారు.

అనంతరం సీపీఎం నేత ఏచూరి, సీపీఐ నేత రాజా, డీఎంకే నేత స్టాలిన్ తదితరులు మీడియాతో మాట్లాడారు. తమిళనాడులో వెంటనే బలపరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఆ డబ్బంతా చట్టబద్ధం కాదు

మూలంగా బ్యాంకుల్లోకి చేరిన డబ్బంతా చట్టబద్ధం అయిపోదని జైట్లీ పేర్కొన్నారు.. రద్దయిన పెద్దనోట్లపై రిజర్వ్ బ్యాంక్ బుధవారం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. రద్దయిన నోట్లలో దాదాపు 90శాతం తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి చేరాయి అని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే అదంతా పెద్ద కుంభకోణం అని విపక్షాలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో జైట్లీ ఈ విధంగా స్పందించారు.

రద్దయిన నోట్లనీ బ్యాంకుల్లోకి తిరిగి చేరాయి అంటే.. ఆ సొమ్మంతా చట్టబద్ధమైనది అని అర్థం కాదు. పెద్దనోట్ల రద్దు తర్వాత నల్లధనం పూర్తిగా నిర్మూలన అయిందని ఎవరూ చెప్పలేరు అని జైట్లీ అన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ అనే అంశాలు ప్రత్యక్ష పన్నుల ఆదాయాన్ని పెంచాయని చెప్పారు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలంలో ప్రయోజనాలు చేకూరుతాయని.. అందుకే ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా నోట్ల రద్దు చేపట్టామని పేర్కొన్నారు.

## కుదుటపడుతున్న టెక్సాస్

కారణంగా 31 మంది ప్రాణాలు కోల్పోయారు. 17 మంది కనిపించకుండా పోయారు. వరదల కారణంగా వీధులు, జాతీయ రహదారులు చెరువులను తలపించడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు వేలాది మంది సహాయక సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న 13వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు హార్వే తుపాన్ లూసియానా వైపు మళ్లడంతో ఆ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## విజయవంతంగానింగికెగిసిన పీఎస్ఎల్వీ-సీ29

ప్రారంభమైంది. నావిగేషన్ వ్యవస్థ కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఏడు ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. ఇందులో 2013లో పంపిన ఐఆర్ఎన్ఎస్ఎస్-1ఏ ఉపగ్రహంలోని మూడు పరమాణు గడియారాలు మొరాయించి సేవలందడం లేదు. దాని స్థానంలో ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్‌ను పంపుతున్నారు.

## పారిశుధ్య పరికరాలను అందజేసిన హెచ్‌పీసీఎల్

చేసారు. మరింత అభివృద్ధికి చొరవ చూపాలని యాజమాన్యాన్ని ఎమ్మెల్యే గణబాబు కోరారు. 2017సం.లో స్వచ్ఛసర్వేక్షన్‌లో సుమారు 500నగరాలతో పోటీపడిన విశాఖ 3వ స్థానం దక్కించుకోవడం ప్రజలు, అధికారుల సమన్వయం, కృషి ఫలితమేనని అన్నారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షన్‌కు ఇప్పటి నుంచే చక్కటి ప్రణాళికతో ముందుకు సాగితే తప్పని సరిగా ఈ ఏడాది కంటే మెరుగైన స్థానాన్ని సాధించవచ్చునన్నారు. ప్రజలు కూడా తమ ఇంట్లో గల వ్యర్థ పదార్థాలను తడి-పొడి గా వేరుచేసి పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. జీవియంసీకి ఎప్పటికప్పుడు సహాయ సహకారాలను అందజేస్తున్న హెచ్‌సీసీయల్ యాజమాన్యానికి కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్-4 జెడ్సీ ఎస్.రమణమూర్తి, జీవియంసీ ఎడీసీ రమణమూర్తి, సీఎమ్‌హెచ్ఓ హేమంత్, హెచ్.పి.సి.యల్ పీఆర్ఓ యు.ఎస్.ఎస్. శర్మ అధికారులు, తెదేపా నాయకులు శీరం పైడిరాజు, కాకిపోలిరెడ్డి, మజ్జిసోమేష్, కొత్తపల్లి ప్రభావతి, కోరాడ శ్రీనివాసరావు, వంశీకిషోర్, ఎమ్మార్పీయస్ జిల్లా నాయకులు కాకర రమణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ ప్రపంచానికే ఆదర్శం

- స్వచ్ఛ భారత్ 201వ రోజు ఏయూలో కార్యక్రమం
- ఏయూ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా
- ఏయూలో ప్రతీ శనివారం సా. 3 నుంచి 5 వరకు స్వచ్ఛభారత్
- విశాఖ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు

విశాఖపట్నంః స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శం అని విశాఖ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. ఆంధ్రాయూనివర్సిటీలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాలలో గురువారం ఉదయం బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్విరామ స్వచ్ఛభారత్ 201 వ రోజు కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపి హరిబాబు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సామాజిక వికాస కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పటిష్ట అమల్లో భాగస్వాములు కావాలని కోరారు. తన ఎంపి ల్యాడ్స్ నిధుల్లో అధిక శాతం మరుగుదొడ్ల నిర్మాణం, బాలికల పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి కేటాయించినట్టు చెప్పారు. ఆంధ్రాయూనివర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాజేంద్రప్రసాద్ గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రజల్లో ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. ఆంధ్రాయూనివర్సిటీలో అమలు అవుతోన్న వివిధ కార్యక్రమాలు ఆచార్య నాగార్జున వర్సిటీలో అమలు చేస్తామన్నారు. ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్విరామ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణ అద్భుతం అన్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎయు పరిశోధక విద్యార్థి ఆడారి కిషోర్‌కుమార్‌ను అభినందించారు. అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్సిటీలో ప్రతి శనివారం సాయంత్రం 3నుంచి 5 గంటలవరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనిలో ఆచార్యులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. 201 రోజుల నిర్విరామ స్వచ్ఛభారత్ కార్యక్రమం లిమ్కాబుక్ ఆఫ్ రికార్డులోకి గుర్తింపు రావడం అభినందనీయం అన్నారు. అనంతరం ఎంపి చేతులమీదుగా స్వచ్ఛభారత్ నిర్విరామ గోడపత్రికను ఆవిష్కరించి విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వై.సత్యనారాయణ, ఆచార్యులు సుబ్రహ్మణ్యం, రాజ్యలక్ష్మి, పద్మావతి, సీతామాణిక్యం, బిజెపి సీనియర్ నాయకులు పివి.నారాయణ, బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు ఆడారి కిషోర్‌కుమార్, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

**నేడు వర్సిటీలో మెగా రక్తదాన శిబిరం .. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు**

ఆంధ్ర విశ్వవిద్యాలయంః ప్రతీ వ్యక్తి స్వచ్ఛంద రక్తదాతగా నిలవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్ద ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కృత్రిమంగా రక్తాన్ని తయారు చేయలేమని, ఒకరు దానం చేయడం ద్వారా మరొకరికి అందించడం సాధ్యపడుతుందన్నారు. దీనిని గుర్తెరిగి సమాజంలో ప్రతీ వ్యక్తి స్వచ్ఛంద రక్తదాతగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మనం అందించే రక్తం మరికొందరి ప్రాణాలను రక్షిస్తుందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ప్రమాదలు, రోగుల సంఖ్యకు అనుగుణంగా రక్తదాతల సంఖ్యపెరగడం లేదన్నారు. యువత చైతన్యవంతమై రక్తదానం పట్ల ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయాలని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ పిలుపునిచ్చారు. రక్తదానాన్ని ప్రోత్సహించే విధంగా ప్రతీ సంవత్సరం వర్సిటీలో మెగా రక్తదాన శిబరాన్నినిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు, నగర పౌరులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.అత్యధికంగా విద్యార్థులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక ట్రోఫీని అందిస్తామని, అత్యధికంగా విద్యార్థినులు రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక బహుమతి అందిస్తామన్నారు.

కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ వి.ఉమా మహేశ్వర రావు, ఎంపీ కె.హరి బాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ రీజినల్ హెడ్ ఆర్.గోకుల క్రిష్ణన్, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.రామచంద్రరావు, సింబయాసిస్ టెక్నాలజీస్ సిఈఓ ఓ.నరేష్ కుమార్, సిఎంఆర్అధినేత మావూరి వెంకట రమణ తదిరతులు పాల్గొంటారన్నారు.

విద్యార్థులు దానం చేసిన రక్తాన్ని నగరంలోని రక్తనిధి కేంద్రాలకు అందించడం జరుగుతుందన్నారు.

# మొక్కలను నాటిన బాలయ్య అభిమానులు



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వార్డ్ బీఆర్టీఎస్ రోడ్డు కిరువైపులా నందమూరి బాలకృష్ణ అభిమానులు మొక్కలను నాటారు. ప్రజాప్రతినిధులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ హరిత హారంలో పాల్గొంటున్నారు. తెలంగాణను ఆకుపచ్చగా మార్చేందుకు సీఎం కేసీఆర్ చేపట్టిన మహా యజ్ఞంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. ఈవిషయంపై అర్బన్ జిల్లా అధ్యక్షులు పాశర్ల ప్రసాద్, వార్డ్ అధ్యక్షులు పివి, లంక సత్తిబాబు తదితరులు హరితహారాన్ని నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు.

# రిజర్వాయర్ నిర్మిస్తే బాగుంటోంది



సింహాచలం : గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా సింహాద్రిపై గాంగదార వద్ద నీటి ప్రవాహం భక్తులను ఆకట్టుకుంటోంది . సంవత్సరం పొడవునా గాంగదార ప్రవహిస్తూనే ఉంటుంది . నగరంలో సిటిసి వారి లెక్కల ప్రకారం సాదారణ రోజుల్లో సుమారుగా గాంగదార నీటి ప్రవాహం గంటకు 20వేల లీటర్లు , కొండక్రింద స్వామివారి ఉద్యానవనం లోకి వస్తున్నా నీరు గంటకు 6వేల లీటర్లు అని లెక్కలు చెబుతున్నాయి . అయితే వర్షాకాలం వస్తే ఇక చెప్పనక్కరలేనంతా నీరు వృదాగా పోతుంది . గతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సుందరకుమార్ (మాజీ) కొండపై నీటిని వృదా కాకుండా ఓ రిజర్వాయర్ నిర్మించటానికి సింహాచలం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కి సుచాలతో పాటు ఆలోచనలు చేసారు . అయితే లోన లొటారం పైన పటారం అన్నట్లు ఎం జరిగిందో ఆ వరాహలక్ష్మీనృసింహ స్వామివారికే ఎరుక . సింహగిరి కొండపై సర్వ వనమూలికలు సృసిస్తూ వస్తున్న నీటిని రిజర్వాయర్ లో దాచ గలిగితే స్వామివారి పూజా అవసరాలతో పటు ఆయన్ని దర్శించుకునే భక్తుల అవసరాలకు ఉపయోగ పడటమే కాకుండా కొండక్రింద ఉన్న సింహాచలం, అడవివరం, విజ్జినిగిరిపాలెం , లండగరువు , సాయినగర్ కాలని, సింహపురిలేఔట్ తదితర గ్రామాలకు ఏడాది పొడవునా మంచి నీటి ఎద్దడి లేకుండా కాపాడు కొవచ్చునని భక్తులు అంటున్నారు . అయితే గతంలో పలుసార్లు గ్రేటర్ మున్సిపల్ అధికారులు ఆలయ అధికారులతో చర్చలు జరిపినట్లు కుడా సమాచారం . ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు , దేవస్థాన అధికారులు , గ్రేటర్ మున్సిపల్ అధికారులు సమన్వయ చర్చలు జరిపి కొండపైన లేదా కొండక్రింద రిజర్వాయర్ నిర్మిస్తే బాగుటుంది అని భక్తులు అంటున్నారు .

# ఎన్టీఆర్ గృహ సముదాయానికి భూమి పూజ చేసిన

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



ఎన్టీఆర్ గృహ సముదాయానికి భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారు

సబ్బవరం: అర్హులైన బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల కోసం గురువారం ఎన్టీఆర్ గృహ సముదాయానికి అసకపల్లిలో అభయ ఆంజనేయ స్వామి ఆలయం దరి 200మంది లబ్ధిదారులకు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అర్హులైనపేద ప్రజలకు ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇల్లు నిర్మిస్తుందన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతు, డ్వాక్రా రుణములను మాఫీ చేసిందని సగర్వంగా చెప్పారు. గ్రామాల్లో, పట్టణాల్లో సీసీ రోడ్లను నిర్మించిందని, పేద ప్రజలను ఆదుకుంటుందని వచ్చే ఎన్నికల్లో మా టీడీపీ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పైల రామారావు, ఆర్ఇసిఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, మాజీ ఎంపీపీ గండి దేముడు, శరగడము శంకరరావు, గవర అప్పారావు, పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు, మడ్డు సూర్యనారాయణ, కొత్తూరు గెడ్డప్ప, బొండా సత్యారావు, సింగంపల్లి శ్రీను, కోరాడ శ్రీను, పల్ల తాతారావు, ఎం.అక్కుబాబు, దొడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.39 కోట్ల వ్యయంతో రామక్రిష్ణా రైతుబజార్

**- ఆధునిక వసతులతో 3వేల చదరపు గజాలలో నిర్మాణం - 120 రైతుబజార్ షాపులు ఏర్పాటు - రూ.5.39 కోట్ల అంచనా వ్యయం**

**- రైతుల సమస్యలకు పరిష్కారంగా ఏర్పాటు -స్మార్ట్‌సిటీలో భాగంగా స్మార్ట్ రైతుబజార్ నిర్మాణం**

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి పరిధిలోని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 26వ వార్డులో 3 వేల చదరపు గజాలలో రూ.5.39 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక స్మార్ట్ రైతుబజార్ నిర్మించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రామక్రిష్ణ రైతుబజార్‌ను స్మార్ట్ రైతుబజార్‌గా రూపొందించ డానికి గురువారం ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామక్రిష్ణా రైతుబజార్ రైతుల సంక్షేమం దృష్ట్యా బి.పి.యస్, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు రూ.5.39 కోట్లతో నిర్మించనున్నట్లు వివరించారు. స్మార్ట్ రైతుబజార్ రైతుల సమస్యల పరిష్కారానికి స్మార్ట్ రైతుబజార్‌ను నిర్మించి రైతులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 120 షాపులను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. విశాఖ పాత నగరాన్ని అన్ని విధాల అభివృద్ధిపరచనున్నట్లు వివరించారు. జగదాంబ కూడలినుండి -పాతపోస్టాఫీసు వరకు రహదారి వెడల్పు కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. నగర అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ విశాఖ లక్ష్యం సాధనకు ప్రజలు సహకరించడం వలననే సాధ్యపడినట్లు అభిప్రాయపడ్డారు. డాబాగార్డెన్, సీహార్స్ కూడలి నుండి డాల్ఫిన్ రహదారి, డంపింగ్ యార్డ్ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.



కార్యక్రమానికి గౌరవ అతిదిగా పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రామక్రిష్ణా రైతుబజార్ నిర్మాణంలో జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రోత్సాహం మరువలేనిదిగా పేర్కొన్నారు. రామక్రిష్ణా రైతుబజార్ నిర్మాణంలో ఎదురైన సమస్యలు, రూ.40 లక్షలతో పార్కుగా రూపొందించడం, ప్రస్తుతం రూ.5.39 కోట్లతో నిర్మాణానికి శంకుస్థాపన అంశాల గురించి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అభివృద్ధి కాముకులని, రైతుల, మహిళా సంఘాల రుణమాఫీకి చంద్రన్న భీమాతో మహిళల భవిష్యత్‌కు దోహదపడినట్లు వివరించారు. నిబద్ధతతో విధులు నిర్వర్తించే కమిషనర్‌గా హరినారాయణన్‌ను అభివర్ణించారు.కార్యక్రమానికి బి.రామురెడ్డి అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి పి.వరలక్ష్మి, శ్రీలక్ష్మి గణపతి చిల్లర వర్తక సంఘం ప్రతినిధి సూర్యనారాయణ, హజ్‌బోర్ట్‌మెంబర్ చిన్న రెహమాన్, ఉమ, తాతారావు, మాణిక్యం, జివియంసి పర్యవేక్షక ఇంజనీర్ వినయకుమార్, ఇ.ఇ మహేష్, వార్డు సభ్యులు రైతుబజార్ వ్యాపారులు, వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్‌మెంట్ పరిశోధనలపై జిఎస్ఐబి కార్యక్రమం



విశాఖపట్నం : మేనేజ్‌మెంట్ రంగంలో సరికొత్త పరిశోధన అవకాశాలు, పద్ధతులపై గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్య క్రమాలు గురువారం ప్రారంభమ య్యాయి. ఉత్తరాంధ్ర లోని వివిధ మేనేజ్‌మెంట్ కళాశాలలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఎస్ఐబి అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్లు కార్యక్రమాలను ప్రారంభిస్తూ అంతర్జాతీయ వాణిజ్యం, లాగిస్టిక్స్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ అంశాలలో పరిశోధనా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆర్థిక రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులు పరిశోధనలకు ఎంపిక చేసుకోవలసిందిగా ఆయన సూచించారు. కార్యక్రమ డైరక్టర్ డాక్టర్ బి.పద్మనారాయణ్ మాట్లాడుతూ ఎస్.పి.ఎస్.ఎస్. ప్యాకేజీ వంటివి పరిశోధనలలో సాంకేతికంగా ఉపకరిస్తాయని దీనిపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సిఇఓ కార్యక్రమాల ఛైర్‌పర్సన్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు

అనకాపల్లి : ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 74వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా గ్రంథాలయ వ్యవస్థాపకుడు పొలమరశెట్టి అప్పారావు, పైడితల్లమ్మ ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు డిబేట్ (వక్తృత్వపు) పోటీలు జరగనున్నాయని ప్రొగ్రాం కన్వీనర్ మారిశెట్టి శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్ విభాగంలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు 'స్వదేశీ ఉత్పత్తులు వినియోగం సమర్ధనీయమా ! కాదా ? అంశంపై ... సీనియర్స్ విభాగంలో 9, 10 తరగతుల విద్యార్థులకు 'భారతీయ సంస్కృతి-పెరుగుతున్న వృద్ధాశ్రమాలు' అంశంపై డిబేట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ప్రవేశ రుసుం చెల్లించనక్కరలేదు. పేర్లను గ్రంథాలయం లైబ్రేరియన్ వద్ద నమోదు చేసుకోవాలి. విద్యార్థి దశ నుంచి సామాజిక అంశాలుపై అవగాహన, పోటీతత్వం అలవర్చాలన్న ధ్యేయంతో నిర్వహిస్తున్న డిబేట్ పోటీలకు జిల్లాలోని విద్యార్థులంతా హాజరుకావచ్చని, ప్రవేశరుసుం ఉచితమన్నారు.

కాగా వివరాలకు 80744 04720 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# వైద్య వృత్తిలో చేసిన సేవలే మంచి గుర్తింపునిస్తాయి



అచ్యుతాపురం: వైద్య వృత్తిలో చేసిన సేవలే వారికి మంచి గుర్తింపునిస్థాయని ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో దోసూరు సబ్ సెంటర్‌లో ఎఎన్ఎమ్ గా పని చేసిన సజ్జా బేబీ సరోజిని పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య శాఖలో పని చేయడం దేవుడిచ్చిన వరమని, చిత్త శుద్ధితో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. మానవ సేవే మాదవ సేవయని అటువంటి సేవ చేసుకొనే అదృష్ఠం వైద్య వృత్తిలో ఎక్కువగా ఉంటుందన్నారు. గ్రామాల్లో వైద్య సేవలు మొదటగా ఎఎన్ఎమ్ నుండే ప్రారంభం అవు తుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటంలో ఆరోగ్య సేవ సిబ్బంది పాత్ర కీలకమైందని అన్నారు. వైద్యులు భీమారావు అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు, ఎమ్‌పిడిఒ బలరాముడు, టీడీపీ నాయకులు సింగంపల్లి అప్పారావు, వైద్యులు లక్ష్మీశైలజా, పి.సాంబమూర్తి, ఎన్‌జిఒ నాయకులు శిలపరశెట్టి శ్రీను సిబ్బంది గ్రేస్, లండా అప్పలకొండ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూస్తాన్ షిప్‌యార్డ్ పురోగతికి భరోసా

## టిఎస్సార్‌కు కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సుభాష్‌బామ్రే హామీ

విశాఖపట్నం: విశాఖలోని హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్ఎల్)ను ప్రఖ్యాతిగాంచిన డిఫెన్స్ షిప్‌యార్డుగా తీర్చిదిద్దేలా చూడాలని రక్షణ మంత్రిత్వశాఖకు తెలిపినట్లు కేంద్ర రక్షణ సహాయమంత్రి డా.సుభాష్‌బామ్రే రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డికి తెలిపారు. ఇటీవల హిందూస్తాన్ షిప్‌యార్డు పునర్వ్యవస్థీకరణకు సంబంధించి టిఎస్సార్ రాసిన లేఖకు స్పందనగా పై విషయాన్ని తెలిపారు. రక్షణ మంత్రిత్వశాఖ ఇప్పటికే రూ.5వేల కోట్ల అంచనా విలువతో రెండు స్పెషల్ ఆపరేషన్ వెసెల్స్ రూ.10వేల కోట్ల అంచనా విలువతో 5ఫ్లీట్ సపోర్టు షిప్స్‌ను నామినేట్ చేసినట్లు టిఎస్సార్‌కు పంపిణ లేఖలో పేర్కొన్నారు. ఈ నామినేషన్లు కాంట్రాక్ట్‌ను నిర్ణయించే ప్రక్రియలో ఉన్నాయని, దీంతో పాటు నౌకా నిర్మాణంలో అంతర్జాతీయ ప్రమాణాలు సాధించేందుకు వీలుగా కొరియాకు చెందిన హుండాయ్ హెవీ ఇండస్ట్రీస్‌తో భాగస్వామ్యానికి కసరత్తు చేసినట్లు తెలిపారు.

దీంతోపాటు హెచ్‌ఎస్ఎల్ రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చాక ఆర్థిక స్థితిగతులు మెరుగయ్యే విధంగా పలు సందర్భాల్లో అందించిన తోడ్పాటును లేఖలో వివరించారు. హిందూస్తానన షిప్‌యార్డు లిమిటెడ్ చాలా సంవత్సరాలు తర్వాత లాభాలను నమోదు చేసుకోవడం ప్రారంభించిందన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి గణనీయమైందని తెలిపారు. ఆ ఆర్థిక సంవత్సరంలో నికర లాభాన్ని రూ.53.77 కోట్లు సాధించినట్లు వివరించారు. క్రమంగా హెచ్‌ఎస్ఎల్ ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. హెచ్‌ఎస్ఎల్ ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహనతో రక్షణ మంత్రత్వశాఖ ఇంకా పురోగతి సాధించేలా పూర్తి తోడ్పాటును అందిస్తుందని మంత్రి సుభాష్‌బామ్రే హామీ ఇచ్చారు.

# అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలి

## మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్నామని మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ అన్నారు. ముఖ్యంగా బహిరంగ మలవిసర్జన అరికట్టి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పట్టణ జనాభాకు తగ్గట్టుగా తాగునీరు వనరులు లేకపోవడంతో ఈ సమస్య ఎదురవుతుందన్నారు. రూ.84కోట్లతో మెగా రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి నివేదిక అందించా మన్నారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చినా అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకా రాలేదన్నారు. ప్రస్తుతం ఎక్కడా తాగునీరు సమస్య లేకుండా ట్యాంకర్లతో నీరు సరపరా చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రూ.2.5కోట్ల 13వ ఆర్థిక సంఘం నిధులతో వివిధ పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం రూ.3కోట్ల 14వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యవరణాన్ని పరిరక్షించుకోవాలి

## ఎంఈఓ ఆర్ఆర్‌కె. నర్సింగ్‌రావు



సబ్బవరం: మొక్కలు నాటడం ద్వారానే మానవ మనుగడ పర్యావరణంతో ముడిపడి ఉన్నందున వాతావరణ సమతుల్యతను కాపాడాలని మండల విద్యాధికారి ఆర్ఆర్‌కె.నర్సింగ్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి గురువారం జక్కాన బంగారమ్మ, రాజ్యలక్ష్మీల జ్ఞాపకార్థంగా పాఠశాలకు రూ.10వేలు విలువైన పుస్తకాలు, సుమారు 100 మొక్కలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈవో ఆర్ఆర్‌కె.నర్సింగ్‌రావు, ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కల నాటారు. అనంతరం ఉచితంగా అందజేసిన పుస్తకాలను విద్యార్థులకు ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మేజర్ పంచాయితీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, బి.వి.రమణమాస్టారు, బాదిరెడ్డి రాము, గొర్లి సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఛలో అమరావతి

**- సెప్టెంబరు 29న దసరా సంబరాలు - ఉత్తరాంధ్రలో దశాబ్ది వేడుకలు**




విశాఖపట్నం : జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, మూడు బెడ్ రూమ్ ఫ్లాట్లులో ఏదో యెకటి తక్షణమే కేటాయించే విధంగా ప్రభుత్వ అవసరమైన చర్యలు చేపట్టాలని ఎ.పి. వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛలా అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎ.పి. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్య దర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి. నారాయణ్ తెలిపారు. సెప్టెంబర్ రెండోవారంలో ఈ కార్యక్రమం నిర్వహించ తలపెట్టామన్నారు. గురువారం వి.జె.ఎఫ్ వినోద వేదికలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ 13 జిల్లాలకు చెందిన జర్నలిస్టు సంఘాల నేతలు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నామన్నారు. సెప్టెంబరు 29న విశాఖ జిల్లా జర్నలిస్టుల దసరా సంబరాలు స్థానిక వైశాఖి జలఉద్యానవనంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు. విందు భోజనం, లక్కీ డిప్‌తో పాటు పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేసామన్నారు. మిఠాయిలు పంపిణీ కార్య క్రమం జరుగుతందన్నరు. ఫెడరేషన్ దశాబ్ది ఉత్సవాలు ఉత్త రాంధ్రలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో యూని యన్ నగర అధ్యక్షులు పి. నారాయణ్‌తో పాటు జిల్లా బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, పాత్రుడు, శేఖరమంత్రి, సునీల్, రామకృష్ణ, విషు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ట్రంప్ ప్రకటన ఆలోచనీయమే

మన ప్రయోజనాల పరిరక్షణకు సొంత విధానాలను ఏమేర అనుసరించగలదనేది ప్రధానం. అమెరికా పాకిస్థాన్‌ను దూరంగా పెట్టి, భారత్‌కు మద్దతు ఇవ్వడం పట్ల మన విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వెలిబుచ్చింది. కానీ ఈ మద్దతు వెనుక గల ఉద్దేశాన్ని కూడా గ్రహించాలి. భారత్‌ను సైనికంగా అఫ్ఘానిస్థాన్ రొంపిలోకి దింపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే నామమాత్రంగా ఉన్న సైనిక సహకారాన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవచ్చు. నాటోయేతర మిత్రపక్షంగా దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాలను కాపాడటం భారత్ బాధ్యతగా మారిపోవచ్చు. అందువల్ల భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన దక్షిణాసియా విధానం ప్రచ్ఛన్న యుద్ధానంతరం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. పాకిస్థాన్‌ను ఇరుకున పెట్టి భారత్‌వైపు స్పష్టమైన మొగ్గును ప్రకటించింది. కానీ అఫ్ఘానిస్థాన్ విధానమే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అఫ్ఘానిస్థాన్‌లో సైనిక చర్యకు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రజాభిప్రాయం కూడా అఫ్ఘానిస్థాన్‌లో యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలనే రీతిలో ఉన్నది. కానీ అధికారం చేపట్టిన తరువాత ఇప్పుడు మరింత మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ నుంచి నిర్ణీత కాల వ్యవధిలో దళాలను ఉపసంహరించుకోవాలనేది ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానం. అది ఎప్పుడు సాధ్యమవుతుందో తెలువదు కానీ, సాధ్య మైనంత తొందరగా ఆ యుద్ధం నుంచి బయటపడాలనే అభిప్రాయమే బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రంప్ నిర్ణీత కాల వ్యవధి అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ నిర్ణయానికి రావడానికి కూడా కారణం ఉన్నది. ఇరాక్ లో మాదిరిగా తమ దళాలను ఉపసంహరించుకుంటే ఆ శూన్యాన్ని ఉగ్రవాద శక్తులు భర్తీ చేస్తాయనే ఆందోళన అమెరికాకు ఉన్నది. కానీ అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నది. సంక్షేమ విధానాలు సన్నగిల్లిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యయాన్ని ఎట్లా భర్తీ చేస్తారనేది పెద్ద సమస్య. యుద్ధం మొదలుపెట్టారు కనుక లబ్ధి జరిగే రీతిలో గౌరవంగా బయటపడాలి. కానీ గతంతో పోలిస్తే తాలిబన్లు అఫ్ఘానిస్థాన్ అంతటికీ విస్తరించారు. అటు ఇరాన్ ఇటు చైనా, రష్యా కాచుకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధభారాన్ని మిత్ర పక్షాలపై మోపాలనేది ట్రంప్ ఆలోచనగా కనిపిస్తున్నది. అమెరికాతో భారత్‌కు వాణిజ్య మిగులు ఉన్నది కనుక, అఫ్ఘానిస్థాన్ అభివృద్ధికి తోడ్పడాలని ట్రంప్ పక్కా వ్యాపారి తరహాలో వ్యాఖ్యానించడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్ మధ్య ఆసియా, దక్షిణాసియా, పశ్చిమాసియాలో ప్రాబల్యం కాపాడుకోవడానికి కీలకం. కానీ అఫ్ఘానిస్థాన్- పాకిస్థాన్ ప్రాంతం తాలిబన్లు, ఐఎస్ తదితర ఉగ్రవాద వర్గాలకు కేంద్రంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. మరోవైపు భారత్‌ను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నది. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థను ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేద్దామనే ఆకాంక్షను ట్రంప్ వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్థాన్ వ్యూహంలో భారత్ కలిసి రావాలని కోరుకుంటున్నది. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. 2001 నుంచి ఇప్పటివరకు మూడు వందల కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం అందించింది. రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించి పెట్టింది. ఇకముందు కూడా పునర్నిర్మాణంలో భారత్ తోడ్పాటు ఉంటుంది. కానీ ట్రంప్ ఆశిస్తున్నది అంతకుమించిన సైనిక సహాయం. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌కు నాలుగు సైనిక హెలికాప్టర్లను సమకూర్చింది. భారత్ నుంచి మరింత సైనిక మద్దతు కావాలని అమెరికా సైనిక కమాండర్ జాన్ నికల్సన్ గత ఏడాది కోరారు. కానీ అఫ్ఘానిస్థాన్ యుద్ధం మొదలు పెట్టి పదహారేండ్లు అవుతున్నది. నాటో దేశాలు సైనికంగా, ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. అమెరికా, యూరప్ దేశాలలోని ప్రజలు అఫ్ఘానిస్థాన్ పోరాటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నట్టు తాజా సర్వేలు సూచిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధకాలమంతా అమెరికా మిత్రదేశంగా ఉన్నది. భారత్ సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నది. ఈ మైత్రి అంతర్జాతీయ రంగంలో బల ప్రదర్శనకు, దౌత్య విధానాలకే పరిమితం కాదు.

అమెరికా సూచించిన ఆంతరంగిక, ఆర్థిక విధానాలు పాకిస్థాన్‌ను కల్లోల భరితం చేశాయి. భారత్ సోవియెట్ యూనియన్ వైపు మొగ్గు చూపినప్పటికీ, అలీన విధానాన్ని వదిలిపెట్టలేదు. స్వావలంబన, సంక్షేమ విధానాలను కూడా అనుసరించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది.

# అధ్వాన్నంగా రహదారులు

కొయ్యూరు : మండలంలోని మంప నుండి గంగవరం వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారైంది. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు కాదు కనీసం పాద చారులు నడిచేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. మంప నుండి గంగవరం గ్రామంతో ఆపటు ఆకులపాడు, చిక్కుడుపాడు, కొత్తగంగవరం గ్రామాలు కూడా ఈ బురదమయంలోని రహదారిలో నడిచివెళ్లేందుకు అనేక ఇబ్బంది పడుతున్నారు.

ఈ రహదారిపై అధికారులకు పాలకులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని అక్కడి గిరిజనులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి మంప నుండి డి.గంగవరం రహదారి బాగు చేయాలని ఈ మూడు గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.



అధ్వాన్నంగా ఉన్న రహదారి

## రెండు లక్షల ఇళ్లకు జియోట్యాగింగ్

### జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి

రావికమతం : జిల్లాలో రెండు లక్షల ఇళ్లకు జియోట్యాగింగ్ పూర్తి చేశామని జిల్లా పంచాయతీ అధికారి బి.కృష్ణకుమారి తెలిపారు. రావికమతంలో జరుగుతున్న జియోట్యాగింగ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఐదు లక్షల ఇళ్లకు జియోట్యాగింగ్ చేయాల్సి ఉందన్నారు. 927 పంచాయతీలకు 319 మంది కార్యదర్శులు ఉన్నారని, ఒక్కొక్క కార్యదర్శికి రెండు పంచాయతీలను అప్పగించామన్నారు. అయినప్పటికీ జియోట్యాగింగ్ ఆశాజనకంగానే జరుగుతుందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో నెట్‌వర్క్ అందుబాటులో లేక జాప్యమవుతుందని చెప్పారు. సబ్బవరం మండలం ప్రథమ స్థానంలోను, రావికమతం ద్వితీయ స్థానంలో ఉందన్నారు. ఆమెతో పాటు రావికమతం ఈవోపిఆర్‌డి మహేష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మోహన్ ఉన్నారు.

## సెప్టెంబర్ 6న మండల సమావేశం

నర్సీపట్నం : సెప్టెంబర్ 6వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని నర్సీపట్నం ఎంపిడిఒ బిహెచ్‌వి.రమణబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు జరిగే సమావేశంకు వివిధ శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు మండల సమావేశం

గరివిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల సమావేశం జరగనున్నదని ఎంపిడిఓ అన్నపూర్ణదేవి తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపిటిసీలు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## ఒడిఎఫ్ బృందంతో జోన్-5 జెడ్సీ సమావేశం



గాజువాక: ఛతీస్‌గడ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలనుంచి విచ్చేసిన ఒడిఎఫ్ బృందంతో జోన్-5జెడ్సీ సోమన్నారాయణ గాజువాక జోన్-5 కార్యాలయంలో సమావేశమయ్యారు. గురువారం నిర్వహించిన ఈ సమావేశంలో ఒడిఎఫ్ బృందంతో జోన్-5జెడ్సీ సోమన్నారాయణ అమలు జరుగుతున్న పారశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత వంటి పలు అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యంపై జరుగుతున్న పలు అంశాలను ఒడిఎఫ్ టీం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోన్-5 జెడ్సీ సోమన్నారాయణ మాట్లా డుతూ జోన్ పరిధిలో ప్రజల సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అమలు జరగాలంటే ప్రజల సహకారం ఎంతైన అవసరమని అన్నారు. అప్పుడే అభి .వృద్ధికి అస్కారం వుంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జాతీయ స్వచ్ఛభారత్ అవార్డు గ్రహీత జి.సువార్ణారెడ్డి, జాతీయ ఉత్తమ మహిళా అవార్డు గ్రహీత సర్వసిద్ది అనంతలక్ష్మి, స్థానిక నేతలు, వివిద శాఖల అధికారులు, రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందాలు పాల్గొన్నాయి.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం తెదేపా తోనే సాధ్యం

గాజువాక: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం తేదేపాతోనే సాధ్యమని గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని తీవ్ర ఆనారోగ్యానికి గురైన కుటుంబాలకు చెందిన 21మంది లబ్దిదారులకు సుమారు రూ. 15లక్షల చెక్కులను ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు మట్లాడుతూ రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్న సంక్షేమం, అభివృద్ధిని మాత్రం అశ్రద్ధ చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో నేటి వరకు తీవ్ర ఆనారోగ్యానికి గురైన కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధినుంచి సుమారు కోటియాబైలక్షల రుపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు. చంద్రన్న భీమా పథకంలో ప్రతీ ఒక్కరూ నమోదు చేసుకోవాలని, దాని వలన రాబోయే రోజుల్లో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు, సాదారణంగా మరణిస్తే రూ.2లక్షలు బాధిత కుటుంబాలకు చంద్రన్న భీమా పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులో ఉన్న ప్రతీ కుటుంబం చంద్రన్న భీమా పథకం లో రిజిష్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్, పల్లాశ్రీనివాస్, కాకిగోవింద్‌రెడ్డి, గంధంశ్రీనివాస్, గోమాడ వాసు, వియ్యపు కొండబాబు, మాడిశ కనకరాజు, సర్వసిద్ది అనంతలక్ష్మి, సిగటాపు సుజాత, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కవి సమయం

### ఆశల పల్లకి

ఆ, క్షణంకై - ఆ, ఒక్క క్షణంకై;
ఈ క్షణాలు - ఈ అన్వేషణ
ఈ ఆరాటం - ఈ ఆర్బాటం
నిండు నూరేళ్ల జీవితం కావాలని
ఆ కాంక్ష - ఆ కాంక్ష - ఆ కాంక్ష
ఎక్కడున్నదో! నా పిట్టా!
ఎక్కడున్నదో ! నా గుట్టా! అని
వేదికి, వేదికి, వేదికి ఎన్నుకున్నా!
వివాహా మహోత్సవం ఏర్పాట్లు
చేసుకున్నా! ... ॥ఈ క్షణం॥
బందు మిత్రులను - ఆడపడ్చులను
ఆహ్వానించుకున్నా!
తోటి పెళ్లి తతంగాలు జరుపుకున్నా!
వేది పండితుతుల శోత్రాలతో,
మంగళ వాయిద్యాలతో,
అక్షింతాల - ఆశ్వీరవాదాలతో,
మూడుముళ్లు కట్టా! ... ॥ ఆ క్షణం॥
పసుపుబొత్తుల - బ్రహ్మముడులతో
అగ్నిసాక్షిగా ఉండాలని - అగ్నిహోమము
చుట్టూ;
చిలకట్టు కట్టె చిలక - చిటికిన వ్రేళ్లు
పట్టుకొని
ఏడడుగులు నడ్చుకున్నా!
ముత్యాల తలంబ్రాల ముచ్చట్లు
జరుపుకొన్నా!
ఆశల పల్లకి ఎక్కి ఊరేగించుకున్నా!
...॥ఆ క్షణం॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : శుద్ధ దశమి ఉ.6,23;
పూర్వాషాడ పూర్తి మ.వ.3.28ల 5.14

శుక్రవారం 01-09-2017

**మేషం** : చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది.ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ యత్నం ఫలిస్తుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం. **వృషభం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి. **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది. **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొ న్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపా రాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్ని కల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అను కూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్క దారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది. **ధనుస్సు** : దంప తుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది. **మకరం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిర చరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. **కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికంఅవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమా వేశం నిరాశా జనకంగా ముగుస్తుంది. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీతవృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీనజాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తి గలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్నవాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగలవాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా -సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది. వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి. మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసేవాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# బ్రిడ్జిపై ప్రయాణికులు అవస్థలు

గరివిడి: స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బ్రిడ్జిపై గుండా రోజు విజయనగరం, చీపురుపల్లి, రహాదారి వైపు వెల్లడానికి వందలాది ఆర్.టి.సి బస్సులు, లారీలు, జీపులు, ఆటోలు, పలు ద్విచక్ర వాహనాలు ద్వారా వేలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. బ్రిడ్జికి ఇరువైపులు సుమారు 70 విధ్యుత్ దీపాలు గలవు. అయితే అందులో 80 శాతం బల్బులు మరమ్మతులకు గురై వెలగడం లేదు. దీనితో రాత్రి పూట వాహనాలు నడిపే వివిధ వాహనాలు చోధకులకు ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగ్గా కనబడడం లేదు. దీనివలన బ్రిడ్జిపై రాత్రిపూట ఎప్పుడు ఎలాంటి ప్రమాధాలు జరుగుతాయోనని ప్రయాణికులు నుండి ఆందోళన వ్యక్తమవుతుంది. అంతే కాకుండా బ్రిడ్జి కి ఇరువైపుల నడిచి వెళ్ళే ప్రయాణికులు నడవడానికి పలకలు వేసిఉన్న పుట్‌పాత్ కలదు. అయితే చాలా వరకు ఈ పలకలు గాలి వానలకు ఇరిగి పోయి మరమ్మతులకు గురైనాయి. దీనివలన నడక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. చీపురుపల్లి, విజయనగరం రూట్ వైపుల బ్రిడ్జి సివారు భాగాలులో ఉన్న మలుపులు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలలో ప్రయాణికులు గాయాలు పాలవుతున్నారు. ఒక్కొసారి ప్రాణాలు కూడా కొల్పోతున్నారు. ఈ ప్రాంతంలో స్పిడ్ బ్రెకర్లు ఎర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. సమస్యపై సంబంధపు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందనలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రైతులకు అందుబాటులో
# 15 టన్నుల యూరియా

వేపాడ: వరిసాగు చేస్తున్న రైతుల కోసం ప్రస్తుతం గొడౌన్‌లో 15 టన్నుల నాగార్జున నీమ్ యూరియా సిద్ధంగా ఉందని స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీ ఈవో పిల్లా అప్పారావు తెలిపారు. గతంలో పెట్టిన ఇండెంట్ ప్రకారం 30 టన్నుల యూరియా సరఫరా కాగా ఇప్పటి వరకు 15 టన్నుల ఎరువులు రైతులకు అందించడం జరిగిందన్నారు. అదనంగా మరో 30 టన్నుల యూరియా, 10 టన్నుల డీఏపీ ఎరువుల కోసం ఇండెంట్ పంపించామన్నారు. త్వరలో ఆ ఎరువులు కూడా సరఫరా కానున్నందున ఎరువులు అవసరమైన రైతులు ఆధార్ కార్డుతో పాటు బస్తా ఒక్కంటికి రూ.298లు చెల్లించాల్సి ఉందన్నారు. ఎకరానికి 50 కేజీల ఎరువుల బస్తాను మాత్రమే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని పీఏసీ ఎస్‌ఈఓ అప్పారావు కోరారు.

# రామయ్యకు భారతవిద్యాశ్రీ అవార్డు



గరివిడి: కాపుశంభాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న రామయ్య భారత విద్యాశ్రీ అవార్డుకు ఎంపికైనారు. వచ్చె నెల 3 వ తేదిన తూర్పు గోదావరి జిల్లాలో ఆత్రేయపురం భారత్ టాలంట్ సంస్థ వారు ఈ అవార్డును రామయ్యకు అందజేయనున్నారు. రామయ్య గత 14 సంవత్సరాలుగా పేద విద్యార్ధులకు ఉచితంగా హిందీని భోదిస్తూ, ప్రాథమిక, మాధ్యమిక తది తర పరీక్షలు ఉచితంగా ఫీజులు కడుతూ విద్యార్ధులు హిందీ భాషాలో ప్రావిణ్యత పొందేందుకు కృషి చేసారు. సుమారు 150 మంది విద్యార్ధులకు ప్రవీణ మరియు హిందీ పంపిట్లుగా రామయ్య తీర్చిదిద్దారు. దీనిని గుర్తించిన భారత్ టాలంట్ సంస్థవారు రామయ్యకు అవార్డు ఎంపిక చేసినారు.

# ఘనంగా మరిడిమాంబ పండుగ




పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గురువారం మరిడిమాంబ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా బండారు తనయుడు బండారు అప్పలనాయుడు, పరవాడ ఎమ్‌పిపి మాసవరపు అప్పల నాయుడు పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరము ఆలయ ప్రాంగణములో గల కమ్యూనిటీ హాల్‌లో సమర సత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చుక్క సన్యాశిరావు, పైల రామ చంద్రరావు, రెడ్డి శ్రీనువాసు రావు, మాజీ ఎంపీపీ నీలబాబు, సన్ని దేముడు, పైల పోతి నాయుడు, చుక్క వెంకట రావు, పైల హరీష్, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధన



పరవాడ: పరవాడ మండలము బొద్దపువాని గ్రామంలో శ్రీసిద్ధివినాయకుని మహోత్సవములు సందర్భంగా బి.వి.పి.యూత్ వారి అధ్వర్యంలో గురువారం భారీ అన్న సమారాధను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బండారు అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా వినాయకుని నమస్క రించుకొని అనంతరము అన్న సమారాధను ప్రారంభించారు. ఈ అన్నసమారాధనకు భారీ స్పందన లభించింది. చుట్టుపక్కల గ్రామస్తు లందరూ ఈ అన్న సమారాధనలో పాల్గొని వినాయకుని ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి అప్పారావు, బుగిడి గోవింద, మేడిశెట్టి బాలాజి, శ్రీను మరియు యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ అప్పలనాయుడు బాధ్యతల స్వీకరణ



నర్సీపట్నం : వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా అడిగర్ల అప్పలనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబరు చింతకాయల అనిత, వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు, ఎంపిపి సుకల రమణమ్మలు పూల మాలలతో ఆయన్ను సత్కరించి శాలువాలు కప్పారు.

ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సెలవుపై వెళ్ళిన తహశీల్దార్

వేపాడ: మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉంది మండల తహశీల్దార్ కార్యాలయం పని. ఈ కార్యలయంలో ఒక్క ప్రక్క సిబ్బంది లేమితో మండల ప్రజలకు సంబంధించి రెవెన్యూ పనులు తాబేలు నడకమాదిరిగా సాగుతుండగా తాజాగా తహశీల్దార్ వి.పద్మావతి ఈ నెల 28 నుంచి సెలవులో ఉన్నారు. ఈ ఏడాది జూన్ 30 న ఉపతహశీల్దార్ కె. ప్రసాదరావు పదవీవిరమణ పొందగా అప్పటి నుంచి ఆయనస్థానంలో మరొకరిని నియమించ లేదు. దీనికి తోడు ఎప్పటి నుంచో రెండు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కూడా ఖాళీగానే ఉన్నాయి. ఉప తహశీల్దార్ కె. ప్రసాద రావు విధుల్లో ఉన్నంత కాలం అన్నీ తానై వ్యవహరించి పనులు వేగవంతంగా జరిగేలా చూడడంతో జూనియర్ అసిస్టెంట్లులేరన్న వెలితి కనిపంచేదికాదు. కాగా తాజాగా తహశీల్దార్ వి. పద్మావతి వ్యక్తిగత కారణాలతో సుమారు 25 రోజుల పాటు సెలవుపై వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉప తహశీల్దార్ పోస్టును ఇటీవల భర్తీ చేసినప్పటికి ఆయన ఇంకా విధుల్లోచేరలేదు. దాంతో తహశీల్దార్ ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇప్పటివరకు ఎవరికీ అప్పగించకపోవడంతో చిన్నచిన్న పనులు కూడా జరగడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఇన్‌చార్జ్ తహశీల్దార్‌ను నియమించాలని పలువురు కోరుతున్నారు.

## కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రాక

విజయనగరం: కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు సెప్టెంబరు 1వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటలకు విజయనగరం వస్తున్నారు. 2,3 తేదీలలో పర్యటిస్తారు. 4వ తేది ఉదయం 6 గంటలకు విజయనరదం నుండి బయలుదేరి విశాఖపట్నం మీదుగా విజయవాడ వెళ్తారు. విజయవాడలో రాత్రి మకాం చేస్తారు. 5వ తేది రాత్రి విజయవాడ నుండి బయలుదేరి ఢిల్లీ వెళతారు.

# కాఫీ మొక్కలు పెంచండి
## మంచి ఆదాయం పొందండి

ఎమ్‌పిడిఓ రమేష్ రామన్



అనంతగిరి : 2016-2017 సంవత్సరానికి పోడుమొక్కల పెంపకంలో భాగంగా టోకురు పంచాయతీ శిసగుడ గ్రామము పరిధిలో ఎనిమిదిమంది రైతులకు ఎనిమిది ఎకరాలకు ఐదువేల కాఫీ మొక్కలను ఉచితముగా స్థానిక సర్పంచ్ సమక్షములో అనంతగిరి మండల ప్రజాపరిషత్ అధికారి రమేష్ రామన్ అందజేశారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ సూపరెండెంట్ కుమార్ హెచ్‌ఓ. ఈశ్వరరావు, జాతీయ గ్రామీణ పథకం ఇసి పవన్ తాతబాబు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరవాడ బీసీకాలనీలో అన్నసమారాధన

పరవాడ: పరవాడ బీసీ కాలనీలో గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో నేడు భారీ అన్నసమారాధను ఏర్పాటు చేస్తునట్లు వైయస్‌ఆర్‌సీపీ నాయకులు బండారు రామరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో వున్న ప్రతి ఒక్కరూ పాల్గొని వినాయకు ప్రసాదము స్వీకరించవల్సిందిగా ఆయన కొరుచున్నారు.

## దళితుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపీపీ సుకల రమణమ్మ




మాట్లాడుతున్న ఎంపీపీ సుకల రమణమ్మ

నర్సీపట్నం : దళితుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. గురువారం వేములపూడిలోని పౌర హక్కుల దినాన్ని ఘనంగా నిర్వహించారు. విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు సమక్షంలో వేములపూడి ఎస్సీ కాలనీలో ఎంపిపి మాట్లాడుతూ గత కాలానికి, ప్రస్తుత కాలానికి చాలా తేడాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం అంతరానితనం, అమానుషం ఎక్కడా కనిపించలేదన్నారు. సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి పొందాలన్నారు. గ్రామంలో స్వచ్ఛభారత్‌లో అందరూ మమేకమవ్వాలన్నారు. అవసరమైన సౌకర్యాలను కాలనీకి కల్పిస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, సంక్షేమశాఖ తరపున ఎం.అప్పారావు, ఎంపిడిఒ రమణబాబు, పంచాయతీ పరిపాలానాధికారి సుబ్రహ్మణ్యం, పిఆర్‌జెఇ అలేఖ్య, ఆర్‌డబ్ల్యూఎస్ జేఇ మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్ప కుమారి, పలువురు వార్డెన్సలు, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, ఐకెపి ఏపిఎం సత్తిబాబు, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

# సత్యనారాయణ కృషి అభినందనీయం




ప్రిన్సపాల్‌కి సన్మానిస్తున్న దృశ్యం

గరివిడి: విద్యాభివృద్ధికి ఎస్.డి.ఎస్. అటోనమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సపాల్ కె.సత్య నారాయణ చేసిన కృషి అభినందనీయమని శ్రీరాం విద్యాపీఠ్ సెక్రటరీ కె.వి.ఎస్. ఎస్.ఎస్. మూర్తి అన్నారు. సత్యనారాయణ పదవి విరమణ కార్యక్రమం ప్రస్తుతం ప్రిన్సపాల్ దృష్టిలో చంద్రమౌళి ఆధ్వర్యంలో కళాశాలలో గురువారం జరిగింది. ఇందులో పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ విద్యార్ధులను ఉత్తములుగా తీర్చిదిద్దడానికి సత్య నారాయణ నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎస్.ఆర్.జె.కళాశాల ప్రిన్సపాల్ శోభా చలపతి రావు, సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వాకాడ. శ్రీను, వందలాది పూర్వ విద్యార్ధులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా నిధులు నిర్వహిస్తే చర్యలు తప్పవు



విజయనగరం: నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలక్టరు వివేక్ యాదవ్ డిఆర్ డిఎ, వెలుగు అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం డిఆర్‌డిఎ కార్యాలయ సమావేశ మందిరంలో డిఆర్ డిఎ, వెలుగు అధికారు లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలక్టరు ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎపిడి నుండి సిసి వరకు చేరాలని స్పష్టం చేసారు. గతంలో నిర్వహించిన సమావేశాలకు సంబం ధించి తీసుకున్న చర్యలపై ఆరా తీసారు. కార్యాలయపు రికార్డులను సక్రమంగా నిర్వహించ లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మూడేళ్లపైబడి డిఆర్ డిఎ, వెలుగు కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని టూరిజం విభాగానికి బదిలీ చేయాలని ఆదేశించారు. డిఆర్ డిఎ పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. మరుగుదొడ్ల నిర్మాణాలు, వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్త్రీనిధి రుణ లక్ష్యాలను సాదించాలని సూచించారు. జిల్లాలో 600 కిలోమీటర్ల మేరకు ఎవెన్యూ ప్లాంటేషన్ లక్ష్యంగా నిర్ధేశించామని చెప్పారు. నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాటు చెయ్యాలని స్పష్టం చేసారు.

డిఆర్ డిఎ కార్యాలయంలో పరిపాలనాధికారిని నియమించి దస్త్రాలు సక్రమంగా నిర్వహించేలా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో డిఆర్‌డిఎ ఇన్‌చార్జి పిడి, జాయింట్ కలక్టరు-2 కె.నాగేశ్వరరావు, ఎపిడిలు మురళి, సావిత్రి, ఏరియా కోఆర్డినేటర్లు, డిపిఎమ్‌లు, ఎపిఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో
# హెల్మెట్ ధరించాలని భారీ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నర్సీపట్నం : నర్సీపట్నం టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించాలని న బైక్ ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. టౌన్ స్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ పెద బొడ్డేపల్లి వరకు వెళ్లి అక్కడ నుండి శ్రీకన్య సెంటర్ నుండి అబీద్‌సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా టౌన్ సిఐ సింహాద్రినాయుడు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ప్రమాద జరిగినా ప్రాణాలు కాపాడేందుకు హెల్మెట్ ఎంతో దోహదపడుతుందన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తే కాకుండా వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం ఎంతో శ్రేయస్కరమన్నారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు అప్పన్న, దామోదర్‌నాయుడు, ట్రాఫిక్ ఎస్సై, పోలీసు సిబ్బందితో పాటు ఆటో యూనియన్, లోకల్ యూత్ సుమారు 500 మంది వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## భూ రికార్డులు తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### గిరిజన సంఘం నాయకులు మొసియా, భీంపోలు ఎంపీటీసీ పల్లి సరస్వతి

అనంతగిరి : మండలంలో నాన్ షెడ్యూల్డ్ ఏరియా పంచాయతీలలో గత 5నెలలుగా విశాఖపట్నం జిల్లాలో కొనసాగుతున్న భూకుంభకోణం సిట్ విచారణ నెమ్మనెమ్మదిగా అనంతగిరి మండలానికి కూడా ప్రాకింది. మండలంలో నాన్ షెడ్యూల్డ్ పంచాయతీలు ఐదు కలవు. భీంపోలు, గుమ్మకోట, గరుగుబిల్లి, రొంపల్లి, యన్‌ఆర్.పురం నాన్ షెడ్యూల్డు పంచాయతీలలో ఎవరైనా భూములు కొనుక్కోవచ్చును. దీని ఆసరాగా చేసుకొని కొంతమంది భూస్వాములు జిరాయతీ భూములు కాకుండా ప్రభుత్వ భూములు మరియు ఢి ఫారం భూములను గత మండల తహసీల్దారు మండల అధికారులు జిరాయతీగా వెబ్‌లో చేర్పించి రిజిస్ట్రేషన్లు చేసి యున్నారు స్థానిక గిరిజనులు చాలాసార్లు అప్పటి తహసీల్దార్ రాణీ అమ్మాజీ దృష్టికి గిరిజన రైతులు తీసుకు వెళ్లడం జరిగినది. అయినా ప్రయోజనం లేదు. ఇటువంటి వాటిపై గిరిజన సంఘం వారు సిట్ అధికారులకు రిపోర్టు ఇవ్వడం జరిగినది. దీనిపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా పంచాతీలలో రెవెన్యూ రికార్డులు పరిశీలించి ప్రభుత్వ భూములు డి ఫారం భూములు గురించి రికార్డులు అధికారులు పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తున్నది.దీనికికంతటకీ రెవెన్యూ అధికారులు రికార్డులు మార్చడంవలనే జరిగిందని, భూములు అమ్మటానకి మధ్యవర్తులుగా రెవెన్యూ అధికారులే వ్యవహరించేవారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. గతసర్వేయర్ సన్యాసయ్య హయాంలో ఇటువంటి భూరికార్డులు తారుమారు జరిగాయని కనుక భూ రికార్డులు తారుమారు చేసినవారందరిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని స్థానిక గిరిజనులకు న్యాయం చేయాలని గిరిజన సంఘంనాయకులు మొసియ నాగులు. భీంపోలు ఎంపీటీసీ పల్లి సరస్వతి డిమాండు చేశారు.

## దయచేసి మా గ్రామానికి వెళ్లే రోడ్డు బాగు చేయరూ

### నరశింహరాజపురం గ్రామస్తులు

అనంతగిరి : మండలంలో కాశీపట్నం గ్రామం నుంచి నరశింహరాజపురం గ్రామానకు పది కిలోమీటర్ల రోడ్డునకు నాలుగు కోట్ల రూపాయలతో రోడ్డు మంజూరైనది.

రెండు సంవత్సరాల నుంచి రోడ్డుపనులు జరుగుతూనే వున్నాయి కానీ ఇంతవరకు రోడ్డు పూర్తి కాలేదు ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియక గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. పది కిలోమీటర్లు నిత్యావసర వస్తువులకు మరియు హాస్పటల్స్‌కు నడకే శరణ్యం అవుతుంది. వర్షాకాలంలో బురదమయం అవుతుందని, దీనితో ప్రజలు చాలా బాధపడవలసి వస్తుంది. నిత్యం అనేక గ్రామాల ప్రజలకు ఇదేదారి ఈ రోడ్డు చేసే గుత్తేదారుడు రోడ్డు నిర్మాణం సంవత్సరాలు సాగిస్తుండంవలన ఈసమస్య వస్తుందని గిరిజనప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం దీనిపై రోడ్డునకు తగుచర్యలు తీసుకోవలసినదిగా స్తానిక గిరిజనులు గిరిజన సంఘం నాయకులు,నాగులు సింగులు కోరుచున్నారు.

### వనదుర్గమ్మవారి ఆలయంలో
# ఘనంగా చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి రత్నగిరిపై వేంచేసిన వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వరుని పూజ, పుణ్యవచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వ హించారు. 11గం.లకు పూర్ణ హుతి గావించారు. సుగంధ ద్రవ్యాలను ఆలయ ఈవో ఈరంకిజగన్నాధరావు, చైర్మెన్ ఐవి రోహిత్‌లు హోమ గుండంలో వేసారు.పూజా కార్యక్రమాలను ప్రదాన అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి జగన్నాధరావు, చైర్మెన్ ఐవి రోహిత్, పోల్నాటి. లక్ష్మీనారాయణ, గణపతి, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షా హరిక్రిష్ణ జయంతి

యానాం : సీనియర్ మత్స్యకార నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రక్షా హరిక్రిష్ణ జయంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్‌లో గల రక్షా హరిక్రిష్ణ కాంస్య విగ్రహానికి పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్‌ఐ కట్టా సుబ్బరాజు, సమాచార శాఖ అధికారి కాళ సత్యన్నారాయణ, రక్షా శ్రీకాంత్, ఎ నారదా, ఎల్. వెంకటరావు, చింతా వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అలాగే మత్స్యకార పేటలోని నిలువెత్తు శిలావిగ్రహానికి మత్స్యకార నాయకుడు మథర్ థెరిస్సా ఫెలోషిప్ అవార్డు గ్రహీత మల్లాడి సత్తిబాబు, మత్స్యకార నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బెజవాడ గార్డెన్స్‌లోని అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ పల్లవిసేన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పల్లాటి బాబూరావు, యానాం బిసి సంఘ నాయకుడు మల్లాడి సత్తిబాబును, గుంటూరు జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులుగా ఎన్. శ్రీనయ్యను ఎన్నుకున్నారు. ఎ చెల్లారావు పశ్చిమగోదావరి జిల్లా వీరి పర్యవేక్షణలో విశ్వనాథపల్లి సుందర్ ప్రధాన కార్యదర్శిగా, నాగిడి వేణుబాబు కార్యదర్శిగా, కొప్పనాతి శ్రీనివాసు కోశాధికారిగా, ఎస్. ఆనంద్ మరియు కె. వెంకటప్రసాద్, ఉపాధ్యాక్షులుగా, పి. నాగబాబు ప్రచార కార్యదర్శిగా, మరో 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో క్రిష్ణా, గుంటూరు, ప్రకాశం, తూర్పు, పశ్చిమగోదావరి మరియు ఉత్తరాంధ్రా జిల్లాల పల్లవిసేన కార్యకర్తలు మరియు పి. వెంకటనారాయణ, ఎ. రామన్న, పి. బాలాజి, యానాం అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు ఎస్. క్రిష్ణా పాల్గొన్నారు.

# 2019లో టిడిపి విజయం ఖాయం

రావులపాలెం : కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాదించడంతో శుక్రవారం ఆ పార్టీ నాయకులు రావులపాలెంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భముగా డిసిఎమ్మెఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి ఇంటివద్ద కేక్ కట్‌చేసి నాయకులకు పంచారు. కెవి మాట్లాడుతూ చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు జేజేలు పలుకుతూ నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో టిడిపికి బ్రహ్మారథం పట్టారన్నారు. 2019లో టిడిపి చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, గుత్తుల పట్టాభిరామారావు, దాసరి వెంకట ప్రసాద్, వెలగల శ్రీనివాసరెడ్డి, కుడుపూడి శ్రీనివాస రావులతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయ్యాలి

పెద్దాపురం: పంచాయతీల పరిధిలో నిర్మాణం దశలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిని నిర్మాణాలు పూర్తిచేయ్యాలని పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వర రావు ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాల యంలో జరిగిన డివిజన్ స్థాయి అధికారుల సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపురం మండలంలో 11 పంచాయతీలకు గాను 2176 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా వాటిని వెంటనే పూర్తిచేయ్యాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చేనెల ఒకటవ తేదీనాటికి నిర్మాణాలను పూర్తిచేయ్యాలని అన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో డివిజన్‌లోని ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణాలను వేగవంతం చెయ్యవలసిన బాధ్యత అధికారులకు ఉన్నదని ఆర్డీవో అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వరహాలయ్య, ఎంపిడిఒ వసంతమాదవి, ఇతర ఆర్.డబ్ల్యూఎస్ హౌసింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లేబర్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి కార్మికు డిమాండ్

యానాం : వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించినా యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తు కాలయాసన చేస్తున్న అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రవర్మపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఐదు నెలల క్రితం అడవిపాలంలోని గాయత్రి రైస్‌మిల్లులో పనిచేస్తున్న అనసూరి సత్యనారాయణను విధుల నుండి తొలగించగా ఆయనకు రావలసిన గ్రాడ్యూటీ ఇవ్వవలసి ఉన్నప్పటికీ యాజమాన్యం ఇవ్వకపోవడంతో లేబర్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదుచేయడం జరిగింది. దీనిపై నెలలుతరబడి కార్మికశాఖ చుట్టు తిప్పుకుంటూ సమస్యను పరిష్కరించకపోగా కార్మికులకు గ్రాడ్యూటి రాదని కార్మికులతో వాదనకు దిగుతున్నారన్నారు. యాజమాన్యం కార్మికులతో జరిపిన సమావేశాలకు యాజమాన్యం గైర్హాజరు అయినా వారిపై నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. చర్చలు విఫలమైతే పుదుచ్చేరి లేబర్ కమీషనర్‌కు నివేదించవలసి ఉన్నప్పటికి జాప్యంచేస్తున్నారన్నారు. రైస్ యాజమాన్యంతో కుమ్మకై కార్మికహక్కులు కాలరాస్తున్న లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను తక్షణం విధులనుండి తొలగించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కాకినాడ విజయంపై టిడిపి శ్రేణులు సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు ఆద్వర్యంలో టిడిపి కార్యకర్తలు శ్రీ సత్యదేవుని తొలి పాంచాల వద్ద కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంచి సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు మాట్లాడుతూ ఈ విజయం ముందుగా ఊహించినట్టే జరిగిందని ఇది 2019 ఎన్నికలకు సుభ శూచకము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్తిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, నరహరశెట్టి. సూర్యప్రకాష్, పలివెల.సతీష్, మడ్డు.వీరబాబు, బలువు.రాంబాబు, బండారు, రాంబాబు, బండారు.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోరింటలో పశువైద్య శిబిరం

పెద్దాపురం : రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రిలయన్ ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ, రైతులకు భరోసగా పాడిపశువులకు వచ్చే వ్యాధులు గుర్తించి సేవలు అందిస్తున్న రిలయన్స్ పౌండేషన్ అభినందనీయం అన్నారు. అనంతరం 120 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరయమ్మ, కె. సుధ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5వేలు నుండి 20వేలకు ఎన్.ఎఫ్.బి.ఎస్. పెంపు

ఆలమూరు : భర్తను కోల్పోయి నిరాశ్రయులైన మహిళలకు జాతీయ కుటంబ యోజనాపథకంలో ప్రభుత్వం గతంలో యిచ్చిన 5వేలు రూపాయలును రూ20వేలకు పెంచినట్లు డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 2013 సం॥రం ఏప్రిల్ నుండి ఈ పెంపకం జరిగిందని, ఈ పథకంలో ఆలమూరు మండలంలో 2011 సం॥రం నుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించి, వారి జాబితాలను జిల్లా కలెక్టర్ వారికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు సుమారు 35 మంది లబ్దిదారులుకు దరఖాస్తులను మంజూరు నిమిత్తం ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని ఆయన వివరించారు

## ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం



అమలాపురం : మండలంలోని బండారులంక గ్రామం మట్టపర్తివారిపాలెం రామాలయం వద్ద శ్రీరామ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. శ్రీసిద్ధీ బుద్ధీ సమేత వరసిద్ధి వినాయకస్వామివారి 9వ నవరాత్రి మహోత్సవాలు కడలి రామకృష్ణ, విజయలక్ష్మి దంపతులచే కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. స్వామి వారిని పరిసర ప్రాంతాల భక్తులు దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవాలలో శుక్రవారం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. కాగా, స్వామివారికి బండారులంకకు చెందిన మట్టపర్తి రాంబాబు అండ్ బ్రదర్స్ సమకూర్చిన 11కేజీల లడ్డూను వేలం పాట నిర్వహించగా, మట్టపర్తి ప్రసన్న నాగేంద్రకుమార్ రూ.16,400 లకు దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న నాగేంద్రకుమార్‌ను శ్రీరామ యువజన సంఘం సభ్యులు మట్టపర్తి అజయ్ కుమార్, కడలి పల్లపరాజు, మట్టపర్తి కృష్ణ నాగేంద్ర, మామిడిశెట్టి విష్ణుప్రసాధ్, మట్టపర్తి సత్య నారాయణ (ఎంఎస్ఎన్), బొంతు శ్రీనుబాబులు అభినందనలు తెలిపారు. కుడుపూడి బాబు, చొల్లంగి సుబ్బిరామ్, యిళ్ళ ఏడుకొండలు, దంగేటి బుల్లబ్బులు, పిచ్చిక శ్యామ్, పంచాయతీ కార్యదర్శి సూరపరాజు, విఆర్‌వో జయరాజ్ తదితరులు స్వామివారిని దర్శించారు. ఆదివారం నాడు శ్రీస్వామివారి ఊరేగింపు మేళతాళాలు, బాజాభజంత్రీలు, గరగ నృత్యాలతో భారీ ఊరేగింపు జరుగుతుందని ఉత్సవ కమిటీ పేర్కొంది.

## సుభద్రానగర్‌లో పారిశుద్ధ్యపనులు

యానాం : పరిసరాల పరిశుభ్రతకు సుభద్రానగర్‌లో పారిశుద్ధ్య పనులను పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం సుభద్రానగర్‌లో మున్సిపాలిటీ, ప్రజాపనుల శాఖ సిబ్బంది డ్రైనేజ్‌లో కూడికిపోయిన వ్యర్థాలను తొలగించి మురుగునీరు వెళ్ళేవిధంగా పనులుచేపట్టారు. రోడ్ల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. రొడ్డుకిరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపనులశాఖ అధికారులు, మున్సిపాలిటీ సిబంది తదితరుల పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



రావులపాలెం : గత 8 సం॥లుగా విద్యార్థుల మనస్సులో ఎనలేని స్థానం సంపాదించి విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని రావులపాలెం మండల ఉపాధ్యక్షులు దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ అన్నారు. మండల పరిది వెదిరేశ్వరంలో శుక్రవారం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మోహనరావు అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భముగా బదిలీపై వెళ్ళిన సి.హెచ్. శ్రీహరి, డి. రమేష్‌బాబు, ఎస్. రామ ప్రసాద్, జి. స్వీవెన్‌బాబు, పి. మరియన్ రాజు, ఐ. భీమ శంకరం, సిహెచ్. శ్రీనివాసరెడ్డి, ఎ.రాజేశ్వరి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వీరి సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్.ఎమ్.సి. చైర్మన్ బి. రాంబాబు, కో ఆప్టెడ్ మెంబరు దండు సుబ్బరాజు, సయ్యపరాజు శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 6.30 కోట్లతో లొల్ల హైలెవిల్ ఛానల్‌కు రక్షణ గోడ



సమావేశంలో మాట్లాడుతున్న కె.వి.

రావులపాలెం : స్థానిక ఆదిలక్ష్మి నగర్ నుండి అంకాలమ్మ పుంత వరకు గల లొల్ల హైలెవిల్ ఛానల్‌కు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 6.30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు డిసిఎమ్మెస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గోడ నిర్మాణంతో మురుగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఐరన్ గ్రిల్స్ ఏర్పాటుతో సాగునీరు సక్రమంగా ప్రవహిచి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మంత్రి మోపిదేవి ఉమా మహేశ్వరరావు, నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, గుత్తుల పట్టాభిరామారావు, దాసరి వెంకట ప్రసాద్, వెలగల శ్రీనివాసరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, యార్లగడ్డ సునీత, చిలువూరి సతీష్‌రాజు, మండవిల్లి నగేష్, సత్తి రామకృష్ణారెడ్డి, కొవ్వూరి వెంకట సత్యనారాయణ రెడ్డి, కోట శ్రీనివాసరావు, కముజు జ్యోతి, వాసంశెట్టి రామకృష్ణ, పడాల బులి కొండారెడ్డి, జక్కంపూడి వెంకట స్వామి, యార్లగడ్డ సుధాకర బాబు, చప్పిడి సుబ్రహ్మణ్యం, పితాని శ్రీనుబాబు, యార్లగడ్డ ప్రేమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన ఇరుపార్టీల మధ్య వాగ్వాదాలు

ఆలమూరు : మండల పరిధిలో అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రతిపక్ష వైకాపా నాయకులు మధ్య శుక్రవారం వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. గత వారం నంద్యాల అసెంబ్లీ ఎన్నికలలో అధికార అభ్యర్ధి టిడిపి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం, అలాగే కాకినాడ కార్పోరేషన్ ఎన్నికలు జరిగిన 48 డివిజన్లకు శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో అత్యధిక స్థానాలు అధికార టిడిపి -32 స్థానాలలోను, మిత్రపక్షం బిజెపి-3 స్థానాలులో గెలుపొందడంతో పలు గ్రామాలలో అధికార పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సి.ఎం. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, 2019 సార్వత్రిక ఎన్నికలలో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఎన్నుకొంటారని అధికార పార్టీల నాయకులు, కార్యకర్తలు అంటుండగా, అధికార దుర్వినియోగానికి పాల్పడి ఓటర్లను భయభ్రాంతులను చేయడం ద్వారా గెలుపొందారని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక స్థానాలలో వైకాపా అభ్యర్ధులు వైయస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయమని ప్రతిపక్ష వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు వాగ్వాదాలకు దిగారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ





పెద్దాపురంః పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు బస్సు పాస్‌లు సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని హెూంమంత్రి చినరాజప్ప వెల్లడించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పెద్దాపురం మండలానికి చెందిన 1500 మంది విద్యార్థినీ విద్యార్థులకు లలితా ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ సౌజన్యంతో 10వ తరగతి బాలికలకు, 7వ తరగతి బాలురకు ఉచిత బస్సు పాస్‌లు హెూంమంత్రి చినరాజప్ప చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన సభలో హెూంమంత్రి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులకు కంట్రిబ్యూషన్ కింద రూ. 100 విద్యార్థులు చెల్లించాలని దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక లలితా రైసు మిల్లు యాజమాన్యం వీటి సొమ్మును చెల్లించడానికి ముందుకు వచ్చినందుకు వారిని అభినందిస్తున్నానని చెప్పారు. ఆడపిల్లలు విద్యలో మొదటి స్థానంలో ఉన్నారని, అనేకమైన కీలక పదవులలో మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని మంచి విద్యావంతులు కావాలని మంత్రి తెలిపారు. పెద్దాపురం - సామర్లకోటకి 30 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

ఆర్టీసీని బలోపేతం చేసి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడానికి విశేష కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్టిఓ. తహశీల్దార్ కార్యాలయాలకు త్వరలో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. బస్టాండు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నగరానికి కొత్త బస్టాండ్ నిర్మించడంతో ప్రయాణీకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు 20 కిలో మీటర్లు మేర ఉచితంగా బస్సులలో ప్రయాణించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సౌకర్యం కల్పించారన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌ను హెూంమంత్రి సుందరంగా తీర్చిదిద్దడాన్ని అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్ చిన్నతనం నుంచే తర్ఫీదు పొందాలని తెలిపారు. 20 కిలో మీటర్లు వరకే ఉన్న ఈ పాసును కాకినాడ వరకు పొడిగించే అవకాశం కల్పించాలని మంత్రిని, ఆర్‌టిసి అధికారులను చైర్మన్ కోరారు.

ఆర్టీసీ డీఎం పి. భాస్కరరావు మాట్లాడుతూ పెద్దాపురం మండలానికి 1500 ఉచిత బస్సు పాసులకు, అలాగే ఏలేశ్వరానికి 500 బస్సు పాసులకు లలితా ఎంటర్‌ప్రైజెస్ వారి సౌకర్యం అభినందనీయమని చెప్పారు. లలితా ఎంటర్‌ప్రైజెస్ అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ హెూంమంత్రి చినరాజప్ప, ఆర్‌టిసి అధికారుల కోరిక మేరకు కంట్రిబ్యూషన్ చెల్లించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ కురిపూరి రాజు, ఆర్టీసీ డిప్యూటీ సిటిఎం ఆర్‌విఎస్ నాగేశ్వరరావు, ఆర్‌ఎం సిహెచ్ రవికుమార్, జెడ్‌పిటిసి శివనాగరాజు, ఎంపీపీ గుడాల రమేష్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బి. బంగారురాజు, ఆత్మ చైర్మన్ రాంబాబు, 8వ వార్డు కౌన్సిలర్ గోకిన ప్రభాకరరావు రంధి సత్యనారాయణ, జిల్లా రైల్ మిల్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డిఎస్‌పి రామారావు, ఆర్టీసీ సిబ్బంది, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను



## నాకు నేనే పెద్ద అభిమానిని

43 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్... పౌరాణికం, జానపదం, చారిత్రకం వంటి భిన్న నేపథ్యాలు.. 101 సినిమాలు... ఎన్నో అజరామరమైన పాత్రలు ... వెరసి తన సినీ ప్రయాణం అదుతేంగా సాగిందని అంటున్నారు బాలకృష్ణ మూసధోరణిలో అడుగులు వేయడం తనకు నచ్చదని, ప్రతిసారీ వైవిధ్యతతో ఆలోచిస్తానని అంటున్నారాయన. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం పైసా వసూల్. పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నారు. భవ్య క్రియేషన్స్ పతాకంపై ఆనంద్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందఠరేగా బాలకృష్ణతో జరిపిన ఇంటర్వ్యూ ఇది..

**నలభై మూడేళ్ల సినీ ప్రయాణాన్ని విశ్లేషించుకుంటే ఏమనిపిస్తుంది?**

బ్రహ్మాండంగా సాగింది. మొదట్లో నేను సినిమాల్లోకి రావడానికి నాన్న ఇష్టపడలేదు. లేదంటే ఇప్పటికీ 250 సినిమాలు పూర్తయ్యేవి. నేను నటిస్తుండగా నవ్వు సినిమాల్లోకి వస్తానంటే ఎలా ఒప్పుకుంటా అని వారించారు. చదువు పూర్తిచేసుకోమని అనేవారు. చదువుపై నాకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఆయన సినిమాలు చూస్తూ పెరగడంతో నటుడినవ్వాలని నిర?యించుకున్నాను.

**తొలినాళ్లలో నాన్నతో కలిసి చాలా సినిమాలు చేశారు. సెట్స్‌లో మీ మధ్య అనుబంధం ఎలా ఉండేది?**

ఇంట్లో తండ్రిగా మమ్మల్ని గారాబంగా చూసుకున్నా సెట్స్‌లో అడుగుపెడితే మాత్రం మా ఇద్దరి మధ్య నటుడు, దర్శకుడి అనుబంధం ఉండేది. నన్ను ప్రత్యేకంగా గౌరవించడం, దెబ్బలు తగిలినా షూటింగ్‌లకు ప్యాకప్‌లు చెప్పడాలు ఉండేవి కావు. అనురాగ దేవత సమయంలో నా కాలుకు పెద్ద గాయమైంది. ఆయన వచ్చి నన్ను చూసి వెంటనే వాడితో షూటింగ్ చేయాలి డిశ్చార్జ్ చేయండి అని డాక్టర్లతో చెప్పారు.

**గత చిత్రాలతో పోలిస్తే పైసా వసూల్‌లో చాలా హుషారుగా కనిపిస్తున్నారు? కారణమేమిటి?**

పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. తేడాసింగ్‌గా నా పాత్ర వైవిధ్యంగా ఉంటుంది. నా వయసుకు తగినట్లుగా ఈ పాత్ర ఉంటుంది. ట్రైలర్‌లో చూపించినట్లుగా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాకుండా అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. మంచి కథ, పాత్రలు అన్ని చక్కగా కుదిరాయి. ఉప్పు, కారం, తీపి, వగరు చేదు ఇలా షడ్రుచులను మేళవించి విందు భోజనంగా పూరి జగన్నాథ్ ఈ సినిమాను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ప్రేక్షకుల అభిరుచులు రోజురోజుకు మారుతున్నాయి. వేగం పెరిగిపోయింది. వాటిని అందుకోవాలంటే ప్రతి సినిమాలో వైవిధ్యత కనబరచాల్సిందే. ప్రేక్షకులు చూస్తారో లేదో అనే ఆలోచనను పక్కనపెట్టి ప్రతి సినిమా కొత్తగా చేయాలని ప్రయత్నిస్తాను.

**తేడా సింగ్‌గా మీ పాత్ర ఎలా ఉండనుంది?**

దొంగ వస్తువులను రవాణా చేసే వ్యక్తిగా కనిపిస్తాను. అతడి జీవితంలో ఎదురయ్యే సవాళ్లు, ఓ అమ్మాయితో ప్రేమాయణం ఆసక్తిని పంచుతాయి. పరిణితితో కూడిన ప్రేమకథతో పాటు వాణిజ్య హంగులన్నీ ఉన్న చిత్రమిది.

**తెరపై మీ పాత్రలు ఎక్కువగా ఆవేశపూరితంగా సాగుతాయి. నిజజీవితంలో ఎలా ఉంటారు?**

సినిమాలు తప్ప నాకు మరో ప్రపంచం తెలియదు.ఇరవై నాలుగు గంటలు వృత్తి గురించే ఆలోచిస్తాను. నటనతో ప్రేక్షకుల్ని అలరించే అవకాశం అందరికి రాదు. ఆ అదృష్టం నాకు దొరికింది. ఇంతకు మించిన త ృప్తి మరొకటి ఉండదు. మిగతా వారితో పోలిస్తే నా లైఫ్‌ట్కస్టైల్ భిన్నంగా ఉంటుంది. ఉదయం మూడున్నరకే నిద్రలేస్తాను. రోజుకు ఇరవై నుంచి పద్దెనిమిది గంటల పాటు పనిచేస్తాను. కేవలం నాలుగు గంటల పాటే నిద్రపోతాను. అనవసరంగా కోపతాపాలు పెంచుకోవడం, కష్టాలు కొని తెచ్చుకోవడం వల్ల ఉపయోగం ఉండదని నమ్ముతాను.

**పూరి జగన్నాథ్‌తో నా కెమిస్ట్రీ బాగా కుదిరిందని ప్రచార కార్యక్రమాల్లో చెప్పారు. ఆయనతో పనిచేయడం ఎలా ఉంది?**

ఈ సినిమాలో మా ఇద్దరి అభిప్రాయాలు చాలా వరకు కుదిరాయి. పూరి జగన్నాథ్‌తో మరో సినిమా తప్పకుండా చేస్తాను. ప్రతి చిత్రానికి నాకు కొన్ని క్యాలిక్యులేషన్స్ ఉంటాయి. వాటిని ద ృష్టిలో పెట్టుకొనే సినిమాలు చేస్తాను. ఈ సినిమా విషయంలో నా ఊహలన్ని వందశాతం నిజమయ్యాయి. పూరి జగన్నాథ్ తన అనుభవన్నాంతా ఉపయోగించి సినిమాను అదుతేంగా తెరకెక్కించారు.

ఈ సినిమాకు పూరి జగన్నాథ్ పేరును నేనే సూచించాను. నిర్మాత నా ఆలోచన బాగుందని అంగీకరించారు కానీ చిత్ర పరిశ్రమలో చాలా మంది ఆయన గురించి వ్యతిరేకంగా చెప్పారు. అలాంటివి నేను పట్టించుకోను. సినీ పరిశ్రమలో నాకున్న సన్నిహితులు తక్కువే. సాయికొర్రపాటితో పాటు కొద్దిమందితో మాత్రమే సన్నిహితంగా ఉంటాను. అందుకే ఏవీ పట్టించుకోకుండా పూరి జగన్నాథ్‌ను నమ్మి సినిమా చేశాను.

**ఈ సినిమాను 78 రోజుల్లోనే పూర్తిచేశామని ఆడియో వేడుకలో చెప్పారు. తక్కువ రోజుల్లో చేయాలని నిర?యించుకోవడానికి కారణమేమిటి?**

గౌతమిపుత్రశాతకర్ణి సినిమాను 79 రోజుల్లో పూర్తిచేస్తే ఈ సినిమాను 78 రోజుల్లో చిత్రీకరించాం. కె.ఎస్.రవికుమార్‌తో చేస్తున్న సినిమాకు మరో రోజు తగ్గిస్తాం. అలా ఒక్కో సినిమాకు ఒక్కో రోజు తగ్గిస్తూ పోవాలనుకుంటున్నాను. ఒకప్పుడు తక్కువ రోజుల్లోనే సినిమాలు చేసేవారు. రాత్రింబవళ్లు కష్టపడేవారు. ఇప్పుడు తక్కువ రోజులంటే భయపడిపోతున్నారు. సినీ పరిశ్రమపై ఎంతో మంది ఆధారపడివున్నారు. చాలా మందికి సినీ రంగం ఉపాధికల్పిస్తున్నది. వేగంగా సినిమాలు చేస్తే మరింత మందికి జీవనోపాధి కల్పిస్తున్నట్లవుతుందనిపించింది. ప్రతి సినిమాను తొందరగా చేయాలని నిర్ణయించుకున్నాను. సుదీఠ సినీ ప్రయాణంలో జానపదం, చారిత్రకం, ఫాంటసీ ఇలా భిన్న నేపథ్యాలతో సినిమాలు చేశాను. మూసధోరణిలో సినిమాలు చేయడం నాకు నచ్చదు. నా నేచర్ అది కాదు. ప్రతిసారి కొత్త కథలు, ఆర్టిస్టులతో పనిచేయాలనుకుంటాను. చేయగల సత్తా, క్రమశిక్షణ నాన్న నుంచి వచ్చాయి. అందుకే ప్రతి సినిమాను వేగంగా పూర్తిచేస్తాను.

**ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా నటించారని తెలిసింది?**

డూప్ లేకుండా ఆ సన్నివేశాన్ని నేను చేస్తానని ఎవరూ ఊహించలేదు. ఆ సన్నివేశంలో కారులో నా పక్కనే కూర్చున్న శ్రియకు కూడా తెలియదు. నా మీద నమ్మకం ఉందా అని ఆమెను అడిగాను. అవునని సమాధానం చెప్పింది. ఏం చేయబోతున్నావని ఆమె అడగడం పూర్తికాకుండానే కారును రెండు పల్టీలు కొట్టించాను. దాంతో శ్రియ భయపడిపోయింది. లెజెండ్‌లో గుర్రంపై వచ్చి అద్దం పగలకొట్టే సన్నివేశాన్ని డూప్ లేకుండా చేశాను.పాత్రను ఎంజాయ్ చేస్తూ అందులోకి పరకాయ ప్రవేశం చేస్తే రిస్క్ అనే ఆలోచన రాదు.

**సినిమాలో ఏక్ పెగ్‌లా.. అంటూ గీతాన్ని ఆలపించారు? పాట పాడాలనే ఆలోచన మీదేనా?**

ఏ హీరో కూడా తన గొప్పతనాన్ని కీర్తించుకుంటూ స్వంతంగా పాటలు పాడుకోలేదు. తొలిసారి నేనే ఆ పనిచేశా. నాకు నేనే పెద్ద అభిమానిని. నాన్నే నాకు గురువు, దైవం.ఆయన తర్వాత నచ్చే మనిషి ఎవరంటే నాకు నేనే అని సమాధానం చెబుతాను. ఏది చేసినా అంకితభావం, క్రమశిక్షణతో పూర్తిచేస్తాను. నేను సంపాదించుకున్న జ్ఞానం పదిమందికి ఉపయోగపడాలని కోరుకుంటాను. సినిమా షూటింగ్‌లు లేకపోతే సాహిత్యం చదువుకుంటూ కూర్చుంటాను.సినిమాల ద్వారా తెలుగు భాషను పెంపొదించే ప్రయత్నం చేయడం ఆనందంగా ఉంది.

**నాన్న నటించిన కొంటెనవ్వు చెప్పింది... అనే పాటను రీమిక్స్ చేసినట్లున్నారు?**

గతంలో నిప్పులాంటి మనిషి సినిమాలో నాన్నగారి పాటను ఉపయోగించాం. ఆ తర్వాత ఆయన పాటను మళ్లీ ఈ సినిమాలోనే ఉపయోగించాను. డ్యాన్సుల్లో నాన్నగారిని అనుకరించడం థ్రిల్లింగ్‌గా అనిపించింది.

**మీ మనవడు దేవాన్ష్ మీరు నటించిన సినిమాల్ని చూస్తున్నాడా?**

వాడు నాకు పెద్ద ఫ్యాన్. నా పేరు తెలియదు. గోలతాత, శాతకరి? అంటూ పిలుస్తుంటాడు. నా సినిమాలు చూస్తుంటాడు, పాటలు విని నవ్వుతుంటాడు.

**కె. యస్. రవికుమార్ దర్శకత్వంలో చేయబోతున్న సినిమా సందేశాత్మక కథాంశంతో చేస్తున్నారని తెలిసింది?**

కుటుంబ బంధాలకు ప్రాధాన్యమున్న చిత్రమిది. తొలి షెడ్యూల్ పూర్తయింది. కుంభకోణంలో రెండో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది. సినిమా నాన్న నటించిన గుడిగంటలు తరహాలో ఉంటుంది.

**ఎన్టీఆర్ జీవిత కథతో మీరు ఓ సినిమా చేస్తున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి?**

తప్పకుండా నాన్న జీవిత కథతో సినిమా చేస్తాను. కథా చర్చలు జరుగుతున్నాయి.

మరో రెండు మూడు రోజుల్లో దర్శకుడితో పాటు సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడిస్తాను.

**రాజకీయ కథాంశాలతో సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

రాజకీయ కథాంశాలతో సినిమా అస్సలు చేయను. ఇతర కథల కంటే అవే నన్ను ఎక్కువగా వెతుక్కుంటూ వస్తున్నాయి.

---

## అప్పుడు.. ఇప్పుడు...!



మహేష్‌బాబుతో వివాహం అనంతరం సినిమాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు నమ్రత. అయితే సోషల్



మీడియాలో మాత్రం చాలా చురుకుగా ఉంటున్నారామె. తరచూ ఏదో ఒక పోస్ట్ చేస్తూ

మహేష్‌బాబు అభిమానులకు అందుబాటులో వుంటున్న నమ్రత తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో యువకుడిగా వున్న కృష్ణ ఫోటోతో పాటు, స్పైడర్ చిత్ర షూటింగ్‌లో విరామ సమయంలో మహేష్‌బాబు దిగిన ఫోటోలకు ఆసక్తికరమైన ఓ క్యాప్షన్‌ను జతచేసి పోస్ట్ చేశారు. అప్పుడు...ఇప్పుడూ...మా లెంజండరీ మామగారు, ఆయన అందమైన కుమారుడు అంటూ అసక్తికర వ్యాఖ్యల్ని పోస్ట్ చేసి తన భర్త మహేష్‌ని అందగాడు అంటూ నమ్రత మురిసిపోవడం ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తిని కలిగిస్తున్నది. మహేష్‌బాబు ప్రస్తుతం ఎ.ఆర్.మురుగదాస్ రూపొందిస్తున్న స్పైడర్ చిత్రంలో నటిస్తున్నారు. రకుల్‌ప్రీత్‌సింగ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా పాట మినహా చిత్రీకరణ పూర్తయింది. బ్యాలెన్స్‌గా వున్న పాటని ప్రస్తుతం రొమేనియాలో చిత్రీకరిస్తున్నారు.

సెప్టెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.

## మళ్లీ ప్రేమిస్తే...



భరత్, రుహాని శర్మ, అంగనా రాయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మళ్ళీ ప్రేమిస్తే. రామా రీల్స్ పతాకంపై జాన్ సుధీర్‌పూదోట నిర్మిస్తున్నారు. రవి భార్గవన్ దర్శకుడు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. నిర్మాత మాట్లాడుతూ ప్రేమలో మోసపోయే ఓ యువకుడి కథ ఇది. ప్రేమికుడి విరహవేదనను హ ృదయానికి హత్తుకునేలా తెరపై ఆవిష్కరించారు దర్శకుడు రవి భార్గవన్. ప్రేమిస్తే తర్వాత భరత్ నటిస్తున్న వినూత్న ప్రేమకథా చిత్రమిది.విజయ్ కురాకుల అయిదు అదుతేమైన బాణీలను అందించారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెప్టెంబర్ నెలలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపారు. కాశీవిశ్వనాథ్, సురేఖావాణి, సన, కోటేశ్వరరావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ముజీబ్ మాలిక్, ఎడిటింగ్: నందమూరి హరిబాబు, సహనిర్మాత: కిరణ్ తనమాల.

## మారుతి దర్శకత్వంలో...!

రారండోయ్ వేడుక చూద్దాం తరువాత నాగచైతన్య సినిమాల ఎంపిక విషయంలో స్పీడు పెంచారు. ప్రస్తుతం యుద్ధం శరణం, సవ్యసాచి చిత్రాల్లో నటిస్తున్న ఆయన తాజాగా మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నాగచైతన్యతో ప్రేమమ్ వంటి హిట్ చిత్రాన్ని అందించిన సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ తాజా చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. యువ దర్శకుడు మారుతి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి రానుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాతో పాటు శర్వానంద్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించడానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ రెండు చిత్రాలకు సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలో తెలియజేస్తామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.



## పొల్లాచ్చీలో పోరాటాలు

బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా శ్రీవాస్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్నది. పూజా హెగ్డే కథానాయిక. అభిషేక్ పిక్చర్స్ పతాకంపై అభిషేక్ నామా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందఠరేగా నిర్మాత మాట్లాడుతూ ఇటీవల రామోజీ ఫిలింసిటీలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో తొలి షెడ్యూల్ పూర్తి చేశాం. అలాగే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాల్ని చిత్రీకరించాం. దీంతో రెండు షెడ్యూళ్లు పూర్తయ్యాయి. త్వరలో పొల్లాచ్చీలో 15 రోజుల పాటు భారీ షెడ్యూల్ జరపనున్నాం. అక్కడే పీటర్ హేయిన్స్ నేత ృత్వంలో ఓ భారీ పోరాట ఘట్టాన్ని ప్లాన్ చేశాం. ఈ ఫైట్ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ప్రేక్షకులను థ్రిల్ చేసే అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీవాస్ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస్‌కు మరో హిట్ చిత్రంగా నిలుస్తుందన్న నమ్మకంతో వున్నాం అన్నారు. జగపతిబాబు, శరత్‌కుమార్, మీనా, వెన్నెల కిషోర్, మధు గురుస్వామి, లావణ్య ప్రకాష్, పవిత్ర లోకేష్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు.



# పారిశుధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించండి

17వ వార్డులో కమిషనర్ పర్యటన
పారిశుధ్యంపై దృష్టి సారించాలి
పిన్‌పాయింట్ ప్రకారం పారిశుధ్యం పనులు చేపట్టాలి
తడిపొడి చెత్త సేకరణకు ప్రాధాన్యత నివ్వండి
వార్డు ఆఫీసు వెనుక స్థలాన్ని పరిశుభ్రపరచండి
విజయనగర్ పేలస్ లేఅవుట్, పెదవాల్తేరు లలో పర్యటన
ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ
జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: జివియంసి రెండవ జోన్ 17వ వార్డులో పారిశుధ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వహించాలని కమిషనర్ హరినరాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన వార్డులో పర్యటించి పలు సూచనలు చేశారు. తొలుత వార్డు కార్యాలయాన్ని సందర్శించి హాజరు పట్టీ, బయోమెట్రిక్‌లను పరిశీలించారు. 10 మంది కార్మికులు గైరుహాజరయ్యారని, బుధవారం 7 గురు గైరుహాజరయ్యారని పేర్కొంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్ మార్జిన్‌లను పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. తడి-పొడి చెత్త సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వార్డు ఆపీసు వెనుక నున్న స్థలం చెత్తా చెదారంతో నిండి ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయనగర్ పేలస్ లే అవుట్, పెదవాల్తేరులలో పర్యటించారు. ఖాళీ స్థలాలు డంపింగ్ యార్డులుగా, పిచ్చిమొక్కలతో నిండి ఉండడాన్ని గమనించి పరిశుభ్రం చేయించాలని లేకుంటే నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. అనంతరం రాంనగర్ మెయిన్ రోడ్‌లో పుట్‌పాత్‌ను ఖరాబు చేసినందుకు రూ.25వేలును జరిమానావిధించారు.

నగర పరిశుభ్రతకు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠినంగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు.

శానిటరీ సూపర్‌వైజర్ విధుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ కఠినచర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధోనికి హామీ ఇవ్వండి



న్యూఢిల్లీ: వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకూ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఇటీవల వ్యాఖ్యానించిన మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్.. అందుకు సంబంధించి ధోనికి భరోసా కల్పించాలంటూ జట్టు మేనేజ్‌మెంట్ కు హితవు పలికాడు. ఆ రకంగా ధోనికి హామీ ఇస్తేనే అతను మరింత స్వేచ్ఛగా ఆడటానికి వీలుంటుందని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో సెహ్వాగ్ మరోసారి ధోనికి మద్దతుగా నిలిచాడు.

ఒకవేళ ధోని విఫలమైతే అతని స్థానాన్ని భర్తీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను సెహ్వాగ్ తిప్పికొట్టాడు. ఎంఎస్‌కే ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం సరికాదన్నాడు.

ధోని స్థానంపై భరోసా కల్పించాల్సింది టీమిండియా సెలక్టర్లేనని విషయం గుర్తుంచుకోవాలన్నాడు. భారత జట్టు టాపార్డర్ విఫలమైతే అప్పుడు ధోని ఉపయోగం కచ్చితంగా కనబడుతుంది. భారత టాపార్డర్ లో యువరాజ్, సురేశ్ రైనాల వంటి ఆటగాళ్లు విఫలమైన పక్షంలో ఆ తరువాత వచ్చే ధోని ఆదుకుంటాడు. దాన్ని చాలాసార్లు చూశాం కూడా. ప్రస్తుతం అద్భుతమైన ఫామ్ లో ఉన్న ధోని స్థానంపై జట్టు యాజమాన్యం భరోసా కల్పించాలి. 2019 వరకూ నీ స్థానం నీదే అనే హామీ ఇచ్చి ధోని మరింత స్వేచ్ఛగా ఆడటానికి దోహద పడండి'అని సెహ్వాగ్ పేర్కొన్నాడు. మరొకవైపు యువరాజ్, సురేశ్ రైనాల స్థానాన్ని కూడా సెలక్టర్లు పరిశీలించాలని సూచించాడు.

# డేరా చీఫ్‌గా గుర్మీత్ కుమారుడు?



చండీగఢ్: అత్యాచారం కేసులో డేరా సచ్చా సౌధా అధినేత గుర్మీత్ సింగ్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష పడిన నేపథ్యంలో తదుపరి చీఫ్ ఎవరన్న అంశం తెరపైకి వచ్చింది. గుర్మీత్ జైలుపాల వడంతో డేరా అధినేత్రిగా ఆయన దత్త కుమార్తె హనీప్రీత్ ఇన్సాన్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, గుర్మీత్ సొంత కుమారుడైన జస్మీత్‌కే బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో గుర్మీత్ తల్లి నసీబ్ కౌర్, భార్య హర్జీత్ కౌర్ జస్మీత్‌కు సాయం చేస్తున్నారట. త్వరలో హర్జీత్, నసీబ్‌లు గుర్మీత్‌ను కలిసి డేరా బాధ్యతలు జస్మీత్‌కు అప్పగించాల్సిందిగా కోరనున్నారట. మరోవైపు ప్రస్తుతం డేరాకు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న విపాసన ఇన్సాన్ డేరా అధినేత్రిగా బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా కనిపిస్తోంది.

ఈ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని డేరా నిర్వాహకులు చెప్తున్నారు. వీటికంటే ముందు గుర్మీత్‌కు న్యాయస్థానం విధించిన 20 ఏళ్ల జైలు శిక్ష విషయయై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడమే తమ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు.

## ఈ బ్యాంకులో రుణాలపై వడ్డీ తగ్గింపు

దిల్లీ: ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ ఖాతాదారులకు శుభవార్తను ప్రకటించింది. రుణాలపై వడ్డీరేట్లను 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. బ్యాంక్ రుణాలపై వడ్డీరేటును 9.35శాతం నుంచి 9.15శాతానికి తగ్గిస్తున్నాం అని బీఎస్‌ఈ ఫైలింగ్ సందర్భంగా పీఎన్‌బీ పేర్కొంది. తగ్గిన వడ్డీరేట్లు సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంతేగాక ఎంసీఎల్‌ఆర్ రేటును కూడా 20 నుంచి 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. ప్రస్తుతం ప్రభుత్వ రంగ అతిపెద్ద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా.. అతి తక్కువ వడ్డీరేట్లతో రుణాలను ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ బ్యాంకులో రుణాలపై వడ్డీ 9 శాతంగా ఉంది. ఎస్‌బీఐ గత జులైలోనే ఈ వడ్డీరేట్లను తగ్గించింది.

# గీతం జిమ్‌సర్‌లో మెగా రక్తదాన శిబిరం



సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గీతం ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో దాదాపు వెయ్యి మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చురుకుగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎన్‌టిఆర్ రక్త నిధితో పాటు లయన్స్, జిమ్‌సర్ బ్లడ్ బ్యాంక్ వైద్య బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తూ అత్యవసర పరిస్థితిలో ఉన్న వారికి ప్రాణం నిలిపేందుకు పెద్ద ఎత్తున రక్తం అవసరం అవుతుందని అయితే డిమాండ్‌కు తగిన విధంగా వివిధ రక్త నిధులలో అందుబాటులో రక్తం లేకపోవటం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. జిమ్‌సర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.వి.వరలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరికి ప్రాణ దానం చేయడంతో పాటు రక్తదాతలకు ఆరోగ్య పరంగా మంచి ఫలితాలు ఉంటాయన్నా రు. జిమ్‌సర్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆర్.సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమణారావు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ జి.వి.స్వామి, ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు మహమ్మద్ కె.ఎమ్.చిస్టీ, ఆర్.హేమ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. గీతం వైద్య విద్యార్థులతో పాటు ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ దంత వైద్య కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.

## దావూద్ విషయమై ముషారఫ్
# ఘాటు వ్యాఖ్యలు



లాహోర్: అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం కోసం ఎన్నో ఏళ్లుగా భారత ప్రభుత్వం వెతుకుతోంది. అయితే దావూద్ పాకిస్థాన్‌లో ఉన్నాడని గతంలో వార్తలు వెలువడినా దీనిని ఆ దేశ ప్రభుత్వం ఖండిస్తూ వచ్చింది. తాజాగా పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ దావూద్ విషయమై ఓ పాకిస్థానీ ఛానెల్‌తో మాట్లాడారు. ఎంతోకాలంగా భారత్.. పాక్‌ను దూషిస్తోంది. అలాంటప్పుడు దావూద్ విషయంలో మేమెందుకు భారత్‌కి సాయం చేయాలి? దావూద్ పాకిస్థాన్‌లోనే ఎక్కడో ఒకచోట ఉండొచ్చు. భారత్ ముస్లింలను చంపేస్తోంది. ఇందుకు దావూద్ దీటుగా ప్రతిస్పందిస్తున్నాడు. అని ముషారఫ్ అన్నారు. 260 మంది ప్రాణాలను బలిగొన్న 1993 నాటి వరుస బాంబు పేలుళ్ల కేసులో దావూద్ ప్రధాన నిందితుడు. ఈ మారణకాండ తర్వాత అతను పాక్‌కు వెళ్లిపోయి... అక్కడి నుంచే నేర సామ్రాజ్యాన్ని నడుపుతున్నాడు. అయితే పాక్ ఈ విషయాన్ని ఎప్పుడూ ఖండించేది. ఇప్పుడు ముషారఫ్ దావూద్ పాక్‌లోనే ఉన్నాడని పరోక్షంగా చెప్పడంతో మరోసారి ఈ విషయం చర్చనీయాంశమైంది. దావూద్ పాక్‌లో 21 మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం ఇటీవల గుర్తించింది. పాక్‌లో అతడికి మూడు చిరునామాలు కూడా ఉన్నాయని పేర్కొంది. బ్రిటన్ ఆర్థిక శాఖ తాజాగా విడుదల చేసిన ఆర్థిక అంక్షల జాబితాలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

## కేంద్రమంత్రులతో
# అమిత్ షా కీలక భేటీ

దిల్లీ: త్వరలోనే కేంద్ర కేబినెట్‌లో మార్పులు జరుగుతాయని వూహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా గురువారం కేంద్రమంత్రులతో కీలక చర్చలు జరిపారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైటీ సహా ఎనిమిది మంది మంత్రులతో అమిత్ షా నేడు భేటీ అయ్యారు. త్వరలో జరగబోయే గుజరాత్ ఎన్నికల గురించే తాము చర్చించామని, ఇంకే విషయాలు ప్రస్తావ-నకు రాలేదని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు తెలిపారు. అయితే మంత్రివర్గ విస్తరణ, మంత్రిత్వ శాఖల్లో మార్పు లు జరుగుతాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ భేటీ ఆసక్తికరంగా మారింది.

మరోవైపు తన అదనపు బాధ్యతలపై అరుణ్‌జైట్లీ చెప్పిన సమాధానాలు కూడా కేబినెట్ విస్తరణపై వస్తున్న వూహాగానాలను బలపరుస్తున్నాయి. రక్షణశాఖ మంత్రిగా ఇంకా ఎంతకాలం కొనసాగే అవకాశం ఉందని జైట్లీని విలేకరులు ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన జైట్లీ.. ఎక్కువ రోజులు కాదు.. ఇంకొంతకాలమే అని సమాధానమిచ్చారు. రక్షణమంత్రి పదవికి మనోహర్ పారికర్ రాజీనామా చేసిన తర్వాత జైట్లీకి అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.



లోకారాధ్యులు పార్వతీపరమేశ్వరులని నమ్మి తల్లిదండ్రుల చుట్టు మూడు సార్లు ప్రదక్షిణ గావించిన వినాయకుడు పరమ శివునికి పూజాదికాలు నిర్వహిస్తున్నారు. సంపద్ వినాయగర్ ఆలయంలో శివ పూజ గణపతిగా భక్తులకు గురువారం దర్శనమిచ్చారు.






# శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు

తిరుమల: తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయం వద్దకువద్దకు చేరుకున్న గవర్నర్ దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న గవర్నర్‌కు రంగనాయకుల మండపంలో అర్చకులు శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనాలు ఇచ్చారు. తితిదే అధికారులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీవారి దర్శనానికి ముందు గవర్నర్ దంపతులు వరాహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com